ముదిరాజ్‌లు రాజకీయంగా ఎదగాలి




నవతెలంగాణ-చేర్యాల

ముదిరాజ్‌లు రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ల సదానంద ముదిరాజ్, డాక్టర్ మాచర్ల భిక్షపతి ముదిరాజ్ అన్నారు. ముదిరాజ్ సంఘం చేర్యాల మండల కమిటీ, చేర్యాల పట్టణ కమిటీలు ముద్రించిన నూతన సంవత్సర క్యాలండర్లను శనివారం మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు యాట యాదగిరి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో పట్టణ ఆరో వార్డు కౌన్సిలర్ యాట కనకవ్వ,ముదిరాజ్ సంఘం పట్టణ అధ్యక్షుడు చింతల రవి,పాక కనకయ్య, చెక్క మల్లయ్య, పుల్లన్న గారి రాజు, సింగరబోయిన రవి, యాట బిక్షపతి, కాటబోయిన సత్తయ్య, యాట శ్రీకాంత్, జలగడుగుల వెంకటేశం, కళ్లెం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 1







మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

ఆదివారం 1 జనవరి 2023

పెరిక సంఘం అభివృద్ధికి కృషి



నవ తెలంగాణ-సిద్దిపేట అర్బన్

రాష్ట్రవ్యాప్తంగా పెరిక సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని పెరిక సంఘం జిల్లా అధ్యక్షులు భూసాని శ్రీనివాస్ అన్నారు. సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికైన మద్ద లింగయ్యను శనివారం ఆయన కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా పెరిక సంఘం ఎంతో పటిష్టంగా ఉందని భవిష్యత్తులో సంఘ అభివద్ధికి ప్రత్యేక కషి జరుగుతుందని అన్నారు. రాజకీయంగా పెరిక సంఘం నుండి ఎదుగుదలను ఆశిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన వారిలో జంగయ్య, దయానంద్, మల్లేశం, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

కేజీబీవీలో నైట్‌వాచ్ ఉమెన్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-కొండపాక

కొండపాకలోని కేజీబీవీలో నైట్‌వాచ్ ఉమెన్ పోస్టుకు దరఖాస్తు చేసుకోవాలని ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఆసక్తిగలవారు జనవరి 4వ తేదీలోగా కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్‌కు దరఖాస్తులు అందజేయాలని తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణత సాధించి 18 నుంచి 45 సంవత్సరాల మధ్య వయస్సు కలవారు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. కొండపాక మండలానికి చెందిన వ్యక్తులు మాత్రమే అవకాశం ఉంటుందన్నారు.

రాజుపై పీడియాక్ట్ నమోదు చేయాలి

నవతెలంగాణ-కొండపాక

హిందూ దేవతలను అవమానిస్తూ అనుచిత వ్యాఖ్యలు చేసిన బైరి రాజుపై పీడీ యాక్ట్ నమోదు చేసి శిక్షించాలని హిందూ ధార్మిక సంస్థలు, అయ్యప్ప సేవా సంస్థ ఆధ్వర్యంలో కుకునూరుపల్లిలో ర్యాలీ నిర్వహించి పోలీస్‌స్టేషన్‌లో శనివారం ఫిర్యాదు చేశారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించిన అనంతరం పోలీస్ స్టేషన్ కు వెళ్లి పోలీసులకు పిటిషన్ ఇచ్చారు.

ఎన్‌డీసీ కిట్ల పంపిణీ



నవతెలంగాణ-కొండపాక

కొండపాక మండలం అంకిరెడ్డిపల్లి గ్రామంలో ప్రభుత్వం అందిస్తున్న ఉచిత మందుల కిట్లను దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు ఎంపీపీ రాగల సుగుణ దుర్గయ్య శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద ప్రజలకు ఉచితంగా మందులు పంపిణీ చేయాలని సీఎం కేసీఆర్ ఈ పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నరసింహులు యాదవ్ ఉపసర్పంచ్ జాలిగామ నరసింహరావు డాక్టర్ శ్రీకాంత్ ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు

నవ తెలంగాణ-గజ్వేల్



తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి 2023 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. శనివారం సాయంత్రం మాట్లాడుతూ 2022 సంవత్సరానికి ముగింపు పలుకుతూ 2023 నూతన సంవత్సరంలో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, పచ్చని పాడిపంటలతో, అష్ట ఐశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని భగవంతుణ్ణి కోరుకున్నామని తెలిపారు.

మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఎస్ఎఫ్ఐ బృందం



నవ తెలంగాణ-కొండపాక

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కొండపాక మండలం దుద్దెడ హైస్కూల్‌లో మధ్యాహ్న భోజనాన్ని శనివారం పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్, జిల్లా అధ్యక్షుడు రెడ్డమైన అరవింద్, జిల్లా ఉపాధ్యక్షుడు కొండం సంజీవ్ ,ఆముదాల రంజిత్ రెడ్డి, సంతోష్, నరేశ్ పాల్గొన్నారు.

డీసీసీబీ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ



నవతెలంగాణ-ములుగు

వంటిమామిడి సహకార బ్యాంకు క్యాలెండర్, డైరీని పీఏసీఎస్ చైర్మన్ బట్టు అంజిరెడ్డి, వైస్ చైర్మన్ కుక్కల నరేష్ గౌడ్, మేనేజర్ నిత్య శనివారం ఆవిష్కరించారు. బట్టు అంజిరెడ్డి మాట్లాడుతూ సహకార బ్యాంకులో రైతులకు అన్ని రకాల సేవలు చేస్తున్నామని వ్యవసాయ వ్యవసాయ రుణాలు చిన్న మధ్యతరహా వ్యాపార రుణాలు గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో గహ రుణాలు మహిళా సంఘాలకు రుణాలు ఇస్తున్నామని ఆయన అన్నారు ఈరోజు డైరీ క్యాలెండర్ ఆవిష్కరించడం ఎంతో సంతోషంగా ఉందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఏపీఎం శైలజ మేనేజర్ నిత్య సిబిసిసిలు, తదితరులు పాల్గొన్నారు.

హక్కులకు విఘాతం కలిగిస్తే చర్యలు



నవ తెలంగాణ-మద్దూరు

పౌర హక్కులకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని మద్దూరు ఎస్సై నారాయణ అన్నారు. దూళ్మిట్ట మండలంలోని కూటిగల్ గ్రామంలో శనివారం పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎవరైనా సరే పౌరుల హక్కులకు భంగం కలిగిస్తే వారి పైన చర్యలు తప్పవని ఆయన అన్నారు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులపై ప్రజలకు అవగాహన కల్పించినట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్ఐ ఐలయ్య సర్పంచ్ దోమ బాలమణి బాలకష్ణ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

- కొత్త దారులేద్దాం!
- అనుభవాల్లోంచి గుణపాఠాలు నేర్చుదాం
- నూతన సంవత్సర స్వాగత కేరింతలు
- మస్తు ధావతులు.. కేక్ కట్ చేసి వేడుకలు
- డ్రంకన్ డ్రైవ్, డీజే సౌండ్స్‌పై పోలీస్ నిఘా





నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

హ్యాపీ న్యూ ఇయర్... ప్రపంచమంతా ఇదే సందడి. అంబరాన్నంటిన సంబరాల్లో జనం మునిగితేలారు. గడిచిన ఏడాదికి వీడ్కోలు చెబుతూ నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. న్యూ ఇయర్ 2023లోకి అడుగుపెట్టారు. నిజమే సంవత్సరం మారితే సంబరపడతాం. ఎందుకంటే గతం గతించిపోయేది. నూతనం భవిష్యత్‌కు పునాదులేసేది. కాలం విలువైనది. తిరిగి రానిది. ఆ కాలచక్రం మరో ఏడాదిని తనలో కలిపేసుకుంది. ఈ వరుసలో గతేడాది అనేక తీపి..చేదు జ్ఞాపకాలెన్నిటినో మిగిల్చింది. గతించిన కాలగమనం అనేక అనుభవ గుణపాఠాలకు పునాధులేసింది. ఆ గతంలోంచి వర్తమానం మీదుగా భవిష్యత్ కాలానికి కొత్త దారులేద్దాం. 'సరికొత్తగా ఆలోచన చేయి. ఆలోచింప చేయి. పిరికివాడికి భయం కనిపిస్తుంది. ధైర్యవంతుడికి అవకాశం కనిపిస్తుంది' అనే స్ఫూర్తితో ముందుకు సాగుదాం.

2023 నూతన సంవత్సరంలోకి అడుగెట్టాం. చిన్నారులు, యువకులు, పెద్దలు ఇలా అందరూ నూతన సంవత్సర వేడుకల్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఆనందోత్సాహాలు... కేరింతలతో వేడుకలు చేశారు. సోషల్ మీడియాలో నేరుగా కలిసి గ్రీటింగ్స్ తెలియజేశారు. కేక్‌లు కట్‌చేసి సంబర పడ్డారు. కొందరైతే మద్యం, మాంసంతో మస్తు ధావతులు చేశారు. కేక్‌లు, మద్యం, మాంసం వంటి వ్యాపారాలు జోరుగా సాగాయి. యువత పెద్ద ఎత్తున వేడుకలు చేసుకుంది. డిసెంబర్ 31వ తేదీ అనేది ఓ వేడుకలా సాగింది. బేకరీలు, స్వీట్ హౌస్‌ల్లో నూతన సంవత్సర కేకులు, స్వీట్స్ కొనుగోలు దారులతో కిక్కిరిశాయి. మటన్, చికెన్, చేపల విక్రయాలు జోరుగా సాగాయి. మద్యం విక్రయాలు టార్గెట్‌కు మించి సాగాయి. అర్ధరాత్రి వేళ న్యూ ఇయర్ వేడుకలు, రోడ్లపై సందడి పేరిట ప్రమాదాలు జరిగే అవకాశమున్నందున పోలీసులు బందోబస్తు పెట్టి కట్టడి చేశారు. డీజేలు పెట్టి సౌండ్ పొల్యూషన్ చేసే అవకాశాల్లేకుండా ఎవరికీ అనుమతులివ్వలేదని ఎస్పీ రమణకుమార్ తెలిపారు. సంగారెడ్డి జిల్లాలో రెండు జాతీయ రహదారులు, సిద్దిపేట జిల్లాలో హైదరాబాద్-కరీంనగర్ రహదారి, మెదక్‌లో జిల్లాలో సంగారెడ్డి-వరంగల్ రహదారిపై పోలీస్ పహారా పెట్టి ప్రమాదాల్ని కంట్రోల్ చేసేందుకు మూడు జిల్లాల పోలీసు అధికారులు చర్యలు తీసుకున్నారు.

మారాల్సింది బతుకులు

కొత్త సంవత్సరంలో గొప్ప విజయాలు సాధించాలని అందరూ కోరుకుంటారు. అవి నెరవేరేందుకు అవసరమైన ప్రయత్నాల్ని చేస్తారు. వ్యక్తులుగా చేసే ప్రయత్నాలతో పాటు వ్యవస్థల్ని నడిపే పాలకుల ఆలోచనలు, విధానాలు కూడా సరికొత్తగా ఉండాలి. అందుకు ఐక్యంగా అడగడం జరగాలి. క్యాలెండర్‌లో 2022 పోయి 2023 రావడం కాదు... కార్మికులు, కర్షకులు, రైతులు, వృత్తిదారులు, నిరుద్యోగులు, మహిళల బతుకులు మారాలి. అందుకు అనుగుణమైన ప్రత్యామ్నాయ విధానాలు బలపడాలి. ఆ దిశగా ఉమ్మడి మెదక్ జిల్లా ప్రజల ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక పరిస్థితుల్లో మార్పులు తీసుకొచ్చే పద్ధతిలో పాలన సాగాలి. అందుకవసరమైన పంథాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు పనిచేయాలి. నూతన సంవత్సరాలెన్నో వస్తున్నా... గ్రామీణ పేదల స్థితిగతుల్లో కొత్త వెలుగులు రావట్లేదు. ఉమ్మడి మెదక్ జిల్లాలో అసంఘటిత రంగంలోనే కాకుండా సంఘటిత రంగంలోనూ వలస కార్మికులు పెరిగారు. బీడీలు చుట్టే శ్రమజీవులకు రోజంతా పని చేసినా రెండొందల ఆదాయం రాని దుస్థితి మారాలి. కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను హరిస్తూ ఫ్లోర్ లెవల్ కనీస వేతనం రూ.4,678గా నిర్ణయించమంటే ప్రధాని మోడీకి కార్మిక లోకంపై కక్షసాధింపేమిటో అర్థమవుతోంది. కనీస వేతనాల కోసం, లేబర్ కోడ్‌ల రద్దు కోసం కార్మికులు కొత్త సంవత్సరంలో నూతన పంథాలో సమరశీల ఐక్య పోరాటాలు సాగించాలి. గ్రామీణ పేదలకు విద్య, వైద్యం అందని ద్రాక్షలా మారిన పరిస్థితులు పోవాలంటే ప్రత్యామ్నాయ రాజకీయ శక్తులు బలపడాల్సిన అవసరముంది. ఆ దిశగా పేదలు సైతం తమ బతుకుల్ని ఛిద్రం చేస్తున్న కేంద్ర విధానాలపై కదలాలి. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలిస్తామని చెప్పి పట్టించుకోని మోడీ తీరుతో ఉపాధి అవకాశాల్లేక తల్లిదండ్రులకు భారంగా మారుతున్న నిరుద్యోగులకు కొత్త సంవత్సరంలో ఉద్యోగం, ఉపాధి లభించాలి.

అభివృద్ధి దిశగా అడుగులు..

మెదక్, సిద్దిపేట, సంగారెడ్డి జిల్లాలు అభివృద్ధి దిశగా దూసుకుపోవాలి. ఇప్పటికే కొంత అభివృద్ధి జరుగుతున్నా నూతన సంవత్సరంలో మరింత వేగంగా అభివృద్ధి చెందాలని జిల్లా ప్రజలు కొత్త సంవత్సరం సందర్భంగా కోరుతున్నారు. 2022లో సంగారెడ్డి పట్టణంలో నూతన మెడికల్ కళాశాల ప్రారంభమైంది. వైద్య విద్యార్థులకు చదువుకునే అవకాశమే కాదు... వైద్య సదుపాయాలు కూడా మెరుగయ్యాయి. జాతీయ రహదారులు, రీజినల్ రింగ్ రోడ్డు అభివృద్ధి ఈ ఏడాదిలో పూర్తవ్వాలి. మెదక్‌లో చానాళ్ల తర్వాత రైలు కూత వినిపించింది. హైదరాబాద్ ప్రయాణం సులువైంది. అదే తరహాలో సిద్దిపేట జిల్లాలో రైలు మార్గాల విస్తరణ పెరగాలి. సిద్దిపేట, గజ్వేలే కాదు దుబ్బాక, హుస్నాబాద్, మెదక్, నర్సాపూర్, నారాయణఖేడ్, జహీరాబాద్, అందోల్ సైతం అంతకుమించి అభివృద్ధి పథంలో దూసుకుపోవాలి. ఈ ఏడాది చివర్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నందున జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు అధిక నిధులు తెచ్చి గత ఎన్నికల వేళ ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలి. పారిశ్రామిక ప్రాంతంగా ఉన్న ఉమ్మడి మెదక్ జిల్లాలో పొల్యూషన్‌ను నియంత్రించాలి. కార్మికులకు కనీస వేతనాలు అమలయ్యేందుకు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు కృషి చేయాలి. అప్పుడే న్యూ ఇయర్ అన్ని వర్గాల ప్రజలకు కొత్త సంతోషాల్ని తెచ్చిపెట్టగలదు.

పీఆర్టీయూ 2023 క్యాలెండర్ ఆవిష్కరణ









నవతెలంగాణ-మర్కుక్

పీఆర్టీయూ మర్కుక్ మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం ఎర్రవల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో మండల విద్యాధికారి ఉదయభాస్కర్ రెడ్డి చేతుల మీదుగా 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పీఆర్టీయూ మండల శాఖ అధ్యక్ష- ప్రధాన కార్యదర్శిలు నారెడ్డి రామకష్ణా రెడ్డి, తుమ్మ కుమార్ మాట్లాడుతూ జనవరి లో ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల షెడ్యూల్ విడుదల చేయాలనీ ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు నీరడి లక్ష్మీ నారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు షాబోద్దీన్, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ చారీ ఉపాధ్యాయులు బిక్షపతి, అన్నపూర్ణ తదితరులున్నారు.

నవతెలంగాణ-జగదేవపూర్: పీఆర్టీయూ జగదేవపూర్ మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వెంకట్రాంరెడ్డి, శేఖర్ ఆధ్వర్యంలో 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను సిద్దిపేట జిల్లా శాఖ అధ్యక్షులు ఆదరాసుపల్లి శశిధర్ శర్మ, మండల విద్యాధికారి ఉదయ భాస్కర్ రెడ్డి కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు విజయకుమార్ చేతుల మీదుగా శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్, మహిళా ఉపాధ్యక్షురాలు రాధిక మండల కార్యదర్శి మోతిరామ్ ఉపాధ్యాయులు బొద్దు నగేష్ బాల నరసింహారెడ్డి, నరేందర్ రెడ్డి, సావిత్రి, సంతోష్ కుమారి, కనకదుర్గ ,శోభ, సునీత , ఐ ఆర్ పి గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

మండల కేంద్రంలో గల అక్షర ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 2023 క్యాలండర్‌ను పాఠశాల యాజమాన్యం విద్యార్థులతో కలిసి ఆవిష్కరించారు. విద్యార్థులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ రామస్వామి, ప్రిన్సిపల్ సంతోషి జ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ సుదర్శన్ , ఉపాధ్యాయులు రేణుక ఉపాధ్యాయ బందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నంగునూరు: నంగునూరు మండల కేంద్రంలో పీఆర్టీయూ నూతన సంవత్సరం 2023 క్యాలెండర్‌ను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు దుబ్బుల రవీందర్ రెడ్డి ఆవిష్కరించారు. నంగునూరు పీఆర్టీయూ మండల అధ్యక్షులు ఎర్ర పార్థసారధి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వ దష్టికి, సంఘ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శుల దృష్టికి తీసుకువెళ్లి బదిలీలు, ప్రమోషన్లు, పాత పెన్షన్ విధానం అమలుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. ఉపాధ్యాయులు వంశీ, నాగేష్, ఆదిరాల సాయినాథ్ శర్మ, రమేష్, శ్రీశైలం, రాజు, రాజిరెడ్డి, నరేష్, సిఆర్పీ పెంటయ్య పాల్గొన్నారు.

నవ తెలంగాణ-గజ్వేల్: పీఆర్టీయూ 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను గజ్వేల్ మండలం శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఊడెం వేమారెడ్డి, తిగుళ్ల లింగంగౌడ్ ఆధ్వర్యంలో శనివారం ఆవిష్కరించారు. అధ్యక్షుడు ఊడెం వేమారెడ్డి మాట్లాడుతూ పి.ఆర్.టి.యు. సంఘం పెద్ద సంఘ అని ఉపాధ్యాయుల సమస్యల సాధనపై నిరంతరం కషి చేస్తున్నారు. శనివారం గజ్వేల్ లో ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారిని కే సునీత, మండల నోడల్ అధికారి వై. కష్ణ అహ్మదిపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎండి కరీముద్దీన్, స్థానిక మండల వనరుల కేంద్రం లో ఆవిష్కరించడం జరిగింది. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పి రామకష్ణారెడ్డి , రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ కరకరాములు, యు శ్రీనివాస్, టి బాలుచరణ్, , రాష్ట్ర కార్యదర్శులు పి శ్రీనివాసరావు, బి పోచయ్య గౌడ్, ఏ. సత్యనారాయణ రెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు సిహెచ్ నాగరాజు, జిల్లా కార్యదర్శి పి వెంకటేశం గౌడ్ మండల అసోసియేట్ అధ్యక్షుడు సి.హెచ్ .భూపతిరెడ్డి కార్యదర్శులు వై నాగరాజు, మాజీ అధ్యక్షులు డి జానకిరామ్ రెడ్డి ,ఎండి బషీరుద్దీన్ ,సీనియర్ నాయకులు జి. శ్రీనివాస్, ఎస్. శ్రీనివాస్ బి. కాశీనాథం జి సంతోష్ రెడ్డి, కె. నరసింహారెడ్డి, సంతోష్ కుమార్, కే ప్రవీణ్ చారి పాల్గొన్నారు.

ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు



నవతెలంగాణ-సిద్దిపేట

జిల్లా ప్రజలకు మంత్రి హరీశ్‌రావు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త ఏడాదిలో సరికొత్త ఆలోచనలు, ఆశయాలు, లక్ష్యాలతో ముందుకు సాగాలని, అందరికీ మంచి జరగాలని నూతన సంవత్సరం సందర్భంగా ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో 2022లో ఒక వైపు జిల్లా, మరో వైపు రాష్ట్రం అన్ని రంగాల్లో పురోగతి సాధించాలని, వృద్ధిలో ఇతర రాష్ట్రాలకు సైతం ఆదర్శంగా నిలిచిందని అన్నారు. అదే స్ఫూర్తితో ఈ ఏడాది కూడా అన్ని రంగాల్లో జిల్లాను, రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపేందుకు నిరంతరం కృషి చేసి, ప్రజలకు మెరుగైన పాలన అందించే లక్ష్యంగా పని చేస్తామన్నారు. ఈ నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి ఇంటా సంతోషాలు వెల్లివిరియాలని, ప్రతి ఒక్కరూ ఆనందకరమైన జీవితం గడపాలని కోరుకుంటున్నానని తెలిపారు.

చైతన్య పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్



నవ తెలంగాణ-సిద్దిపేట

స్థానిక శ్రీ చైతన్య పాఠశాల 2వ శాఖలో వినూత్న వంటకాలతో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించామని ప్రిన్సిపాల్ జయ తెలిపారు. శనివారం ఆమె మాట్లాడుతూ ఈనాటి సమాజంలో ఆరోగ్యవంతమైన శరీరం కోసం ఏ ఆహారాన్ని తీసుకోవాలో విద్యార్థులకు అవగాహన కలిగించేందుకు కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. వండిన, వండని, ఆహార పదార్థాలు సుమారు 300 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ వంటలను ప్రదర్శించారని తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ చైతన్య పాఠశాలల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, డి .జి.యం లక్ష్మణరావు, రీజనల్ ఇంచార్జ్ రాజు, కోఆర్డినేటర్ లక్ష్మీనాయుడు, ఉపాధ్యాయ బందం విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

అందరూ సోదర భావంతో ఉండాలి



నవతెలంగాణ-నంగునూరు

కుల వివక్ష లేకుండా గ్రామంలో అందరూ సోదరభావంతో కలిసిమెలిసి ఉండాలని మార్కెట్ కమిటీ చైర్మన్ రాగుల సారయ్య, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, రాజగోపాల్ పేట ఏఎస్ఐ నితిన్‌పవార్ తెలిపారు. శనివారం నంగునూరు మండలం రాజగోపాల్‌పేట గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం పౌరులందరికీ సమాన హక్కులు కల్పించిందన్నారు. ప్రజలు పౌర హక్కులపై అవగాహన కలిగి ఉన్నప్పుడే సమాజంలో మార్పు వస్తుందన్నారు. దళిత హక్కులు, చట్టాలు, అంటరానితన నిర్మూలన, బాల కార్మికుల చట్టాలపైన అవగాహన కల్పించారు.యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఏల రాజేంద్ర, రెవిన్యూ ఇన్స్పెక్టర్ లింగం,నాయకులు రంగు రాజు గౌడ్, జాజల చందు పాల్గొన్నారు.

పరిహారంలో చెరిసగం?



నవతెలంగాణ-బెజ్జంకి

ప్రజలు, ఉన్నతమైన విద్యనభ్యసించి ఉపాధి లేని యువతకు జీవానోపాధి కల్పించాలనే దఢసంకల్పంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మండల పరిధిలోని దాచారం గ్రామ శివారులోని 124 సర్వే నంబర్‌లో సుమారు 812.38 ఎకరాల భూమిని రైతుల నుంచి సేకరించి పారి శ్రామిక సంస్థల ఏర్పాటుకు నిర్ణయం తీసుకుంది. దీంతో పరిశ్రమలు మాకొద్దు.. మా భూములు మాకు కావాలని గతం కొద్ది నెలల క్రితం కొంత మంది రైతులు అధికారులకు వినతిపత్రమందజేశారు. రైతుల నుంచి సేకరించిన భూములకు ఎకరాకు రూ.10 లక్షల పరిహారమందించడానికి ప్రభుత్వం నిర్ణయించడంతో అధికారులు సుమారు 165 మంది లబ్ధిదారులకు ప్రధాన్యతనిస్తూ, 20 మంది రైతులను విస్మరించి జాబీతాను రూపొందించారు. అర్హులైన లబ్ధిదారుల జాబితాను గ్రామంలోని పంచాయతీ కార్యాలయం వద్ద బహిరంగంగా ప్రదర్శించకపోవడంతో పరిహారమందజేతలో అధికారులు పలు అక్రమాలకు తావిస్తున్నారని రైతులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అధికారులు సహాయ సహకారాలందించడం వల్ల మధ్యవర్తులు ఆరగెంట్రం చేసి పరిహారంలో చెరిసగమనే లోపాయికారి ఒప్పందం కుదుర్చుకుని నిత్యం తహసీల్దార్ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారని మండిపడుతున్నారు. మధ్యవర్తుల ప్రమేయం వల్ల ప్రభుత్వమందజేస్తున్న పరిహారంలో అక్రమాలు చోటుచేసుకుంటున్నాయని, ప్రభుత్వం ప్రత్యేక విచారణ చేపట్టిన తర్వాతే తదుపరి విడత పరిహారమందజేయాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు. దాచారంలోని 124 సర్వే నంబర్‌లో అర్హులైన రైతులను గుర్తించి పరిహారమందజేసే జాబీతా రూపకల్పనకు రెవెన్యూశాఖాధికారులు ప్రత్యేక కొలతలు చేపట్టారని రైతులు చెబుతున్నారు. కొలతల సమయంలో అధికారులు ప్రతి రైతు భూముల నుంచి సుమారు 0.05 ఎకరాలపైన విస్తీర్ణంలో భూమి కోతవిధించారని, కోతవిధించడం వల్ల సుమారు 40 ఎకరాలపైనా భూమి మిగులుగా వచ్చిందని సమాచారం. మిగులుగా వచ్చిన భూమిని అనర్హులతో పాటు లోపాయికారి ఒప్పందంతో దాచారం గ్రామయేతర వారికి పరిహారమందజేతలో మధ్యవర్తులు భాగస్వామ్యం చేసినట్టు వినికిడి. భూ పరిహార జాబీతాల్లో ఎలాంటి అక్రమాలకు తావివ్వడంలేదని అధికారులు చెబుతున్నారని, గ్రామంలోని పలువురి మధ్యవర్తుల ప్రమేయం వల్ల పరిహారం పంపిణీలో అన్యాయం జరుగుతోందని లబ్ధిదారులు మండిపడుతున్నారు.


నిరుద్యోగులను మోసం చేస్తున్న సీఎం కేసీఆర్











నవ తెలంగాణ-సిద్దిపేట


పోలీస్ రిక్రూట్మెంట్‌లో భాగంగా మల్టీపుల్ ఛాయిస్‌లో ఏడు మార్కులు కలపకుండా సీఎం కేసీఆర్ నిరుద్యోగులను మోసం చేస్తున్నాడని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ ఆరోపించారు. శనివారం పట్టణంలోని ముస్తాబాద్ చౌరస్తా వద్ద ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ రిక్రూట్మెంట్ లో భాగంగా ఏడు మార్కులను కలపాలని హైకోర్టు సూచించిన కూడా ప్రభుత్వం పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. నిరుద్యోగుల భవిష్యత్తుతో సీఎం కేసీఆర్ ఆడుకుంటున్నారని, రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం తప్పకుండా చెప్తారని అన్నారు. ఎన్ని అక్రమ అరెస్టులు చేసిన నిరుద్యోగుల పక్షాన రాష్ట్ర ప్రజల సమస్యలపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. జిల్లా మహిళా అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి జిల్లా ప్రధాన కార్యదర్శి మార్గ సతీష్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ బైరి సాయి, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సలీం, యూత్ కాంగ్రెస్ నాయకులు గయాజుద్దీన్ , మైనార్టీ పట్టణ ఉపాధ్యక్షులు ఫయాజ్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-జగదేవపూర్: జగదేవపూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్, కాంగ్రెస్ నాయకులను ఎస్ఐ కృష్ణమూర్తి ముందస్తుగా అరెస్ట్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో పోలీసుల నియామకాలలో జరుగుతున్న అవకతవకలకు నిరసనగా యూత్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చలో ప్రగతి భవన్ ముట్టడికి పిలుపు ఇచ్చింది. శనివారం ఉదయం మండల కాంగ్రెస్ నాయకులను అరెస్ట్ చేశారు. అరెస్ట్ చేసిన వారిలో అజీజ్, వెంకట్, కృష్ణ, రూపేష్, బలరాం తదితరులు ఉన్నారు.

నవ తెలంగాణ-గజ్వేల్: ఎస్సై, కానిస్టేబుల్ ఉద్యోగ నోటిఫికేషన్‌లో జరిగిన తప్పులను సవరించాలని డిమాండ్ చేస్తూ యువజన కాంగ్రెస్ ప్రగతి భావన్ ముట్టడికి పిలుపునిస్తే... ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శి ప్రశాంత్ ఇంటికి వెళ్లి అక్రమంగా అరెస్ట్ చేసి గజ్వేల్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ప్రశాంత్ మీడియాతో మాట్లాడుతూ అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరన్నారు. ఇంత భయంతో ప్రభుత్వాన్ని నడుపుతున్న బీఆర్ఎస్‌ను చూస్తుంటే జాలి వేస్తుందన్నారు. ఉద్యోగ అవకాశాలు కాల్పుస్తున్నామని చెప్తూనే వాటిలో తప్పులు చేసి విద్యార్థుల యువత జీవితాలతో ఆటలు ఆడటం సమంజసం కాదన్నారు. తెలంగాణ ఉద్యమంలో నీళ్ల నిధులు నియామకాలు అనే నినందంతో తెలంగాణ తెచ్చుకుంటే ఆ నియామకాల్లో అవకతవకలు జరిగాయని ఏ విషయం ప్రభుత్వం చూస్తూ జాప్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికయున ప్రభుత్వం దిగివచ్చి జరిగిన విషయం పైన దష్టి సారించి ఆ తప్పులను సవరించాలని డిమాండ్ చేశారు ఈయనతో పాటు నియోజకవర్గ అధ్యక్షుడు శ్రవణ్, జిల్లా కార్యదర్శి కపిల్ రవి ,మండల కార్యదర్శి కమల్ సాయి, పవన్ లను అరెస్ట్ చేశారు.

నవతెలంగాణ-అక్కన్నపేట : తెలంగాణ యూత్ కాంగ్రెస్ పిలుపుమేరకు రాష్ట్రంలో చేపట్టిన ఎస్సై, కానిస్టేబుల్ నియామకాల్లో జరుగుతున్న అవకతవకలపై నిరసనగా ప్రగతి భవన్ ముట్టడి కార్యక్రమానికి పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా అక్కన్నపేట మండలం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పాండ్రాల దామోదర్ ఆధ్వర్యంలో హైదరాబాద్ బయలుదేరిన మండల యువజన కాంగ్రెస్ నాయకులను పోలీసులు అడ్డుకొని అరెస్టు చేయడం జరిగింది. ఈ సందర్భంగా దామోదర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి, యువత పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాల్లో అవకతవకలు జరుగుతున్న ప్రభుత్వం పట్టించుకోకుండా, 31 సెలబ్రేషన్ మీద ఉన్న ఇంట్రెస్ట్ యువత మీద లేకపోవడం యువత దురదష్టకరమని అన్నారు. యువతకు ఉద్యోగ కల్పన జరపకుండా యువతను మద్యం మత్తులో ముంచడానికి రాత్రి 1:30 వరకు బ్రాండి షాపులు మూడు గంటల వరకు, పబ్బులకు అనుమతి ఇచ్చిన దురదష్ట ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం అని అన్నారు. అరెస్ట్ అయిన నాయకులు హుస్నాబాద్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నకీర్తి మునిరాజ్, అక్కన్నపేట టౌన్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ దేవునూరి రాజు, నాయకులు అమరగొంగ రాకేష్, సందబోయిన నవీన్, రాకేష్ నాయకులు తదితరులు ఉన్నారు.

నవ తెలంగాణ-దౌల్తాబాద్: పోలీస్ కానిస్టేబుల్, ఎస్సై పోస్టుల నియామకాల్లో జరిగిన తప్పులను సవరించాలని కోరుతూ తెలంగాణ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రగతి భవన్ ముట్టడికి పిలుపునివ్వడంతో పోలీసులు ముందస్తుగా కాంగ్రెస్ కార్యకర్తలను, నాయకులను అరెస్ట్ చేశారు. కాంగ్రెస్ నాయకుడు మధ్యల స్వామి, యాదగిరి పాల్గొన్నారు.



పేదలకు వరంగా సీఎం సహాయనిధి



నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

ఆపదలో ఉన్న వారికి సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగ పడుతున్నదని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బొల్లారం మున్సిపాలిటీకి చెందిన జి.శశికళకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ. అరవై వేల(60,000/-) చెక్కును శనివారం జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో జరిగిన ఓ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ చంద్రారెడ్డి సమక్షంలో లబ్ధిదా రులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేద, మధ్య తరగతి ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరంగా మారిందన్నారు. సీఎం కేసీఆర్ పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు వి.హనుమంత్ రెడ్డి, నాయకులు వెంకటేష్ గౌడ్, వెంకటయ్య లబ్ధిదారులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా పుల్కుర్తి బ్రిడ్జీ

నవతెలంగాణ-మనూర్



మండలంలోని పుల్కుర్తి బ్రిడ్జీ ప్రమాదాలకు నిలయంగా మారింది. బ్రిడ్జీ దగ్గర గల రోడ్డుపై గుం తలు ఏర్పడడంతో తరచూ ప్రమాదాలు జరుగు తున్నాయి. శుక్రవారం రాత్రి కూడా రాఘవాపూర్ గ్రామానిక చెందిన ఇద్దరు యువకులు బైక్‌పై వస్తుండగా.. బ్రిడ్జీ దగ్గర గుంతలో పడిపోయారు. అదృష్ట వశాత్తు నదిలో పడలేదని.. ఇంకొంచెం అయితే పెద్ద ప్రమాదమే జరిగి ఉండేదని స్థానికులు చెప్పారు. ఇలాంటి ప్రమాదాలు తరచూ జరుగుతున్నా.. అధికార యంత్రాంగం మాత్రం చర్యలు తీసుకోవట్లేదని ఆరోపిస్తున్నారు. ప్రాణ నష్టం జరగకముందే అధికారులు స్పందించి.. గుంతను పూడ్చాలని కోరుతున్నారు.

జిల్లాలో 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు

నవతెలంగాణ-సంగారెడ్డి



జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజులు (జనవరి 1వ తేది నుండి 31 వరకు) జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీసు యాక్ట్-1861 అమలులో ఉంటుందని జిల్లా యస్.పి. యం.రమణ కుమార్ ఓ ప్రక టనలో తెలిపారు. కావున పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేనిది సంగారెడ్డి జిల్లా ప్రజలు ధర్నాలు, రాస్తారో కోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించొద్దని, ప్రజా ధనానికి నష్టం కల్గించే, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూడదన్నారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఈ విషయంలో పోలీసు వారికి సహకరించాలన్నారు. అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరీత్య కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

రూరల్ పోలీస్‌స్టేషన్‌లో డీఎస్పీ తనిఖీలు



నవతెలంగాణ-కంది

సంగారెడ్డి రూరల్ పోలీస్ స్టేషన్‌ను సంగారెడ్డి డీఎస్పీ రవీందర్ రెడ్డి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ రికార్డుల కేసులకు సంబంధించిన సీడీ ఫైళ్లను పరిశీలిం చారు. నేరాల గురించి స్టేషన్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ.. రోడ్డు యాక్సిడెంట్లు, ఆస్తి తగాదాలకు సంబంధించిన నేరాలు, సైబర్ నేరాలపై నిఘా పెట్టాలన్నారు. రూరల్ సీఐ శివలింగం,ఎస్సై శ్రీనివాస్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీల్లో అందోల్ యువకుల ప్రతిభ

నవతెలంగాణ-జోగిపేట



చెన్నైలోని తమిళనాడు ఫిజికల్ ఎడ్యుకేషన్ మరియు స్పోర్ట్స్ యూనివర్సిటీ ప్రాంగణంలో డిసెంబర్ 28 నుంచి 30 వరకు జరిగిన 8వ సబ్ జూనియర్ జాతీయస్థాయి టార్గెట్ బాల్ పోటీల్లో తెలంగాణ బాలుర జట్టు ద్వితీయ స్థానంలో నిలిచి వెండి పతకం కైవసం చేసుకుంది. కాగా సంగారెడ్డి జిల్లా నుంచి అందోల్ గ్రామానికి చెందిన క్రీడాకారులు వికాస్ మరియు భాను ప్రసాద్, ఎండి.షారుక్‌లు ఈ పోటీల్లో పాల్గొని మంచి ప్రతిభ కనబరిచారు. గెలుపొందిన పొందిన క్రీడాకారులకు సంగారెడ్డి జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు సేనపతి, ప్రధాన కార్యదర్శి తరుణ్ రాజ్ వారిని అభినందించారు. ఇదే క్రీడా స్ఫూర్తితో ప్రదర్శిస్తూ బంగారు పతకం సాధించాలని వారు ఆకాంక్షించారు.

పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-మునిపల్లి

పీఆర్టియు సంఘం నూతన క్యాలెండర్‌ను మునిపల్లి జెడ్పిటిసి సభ్యురాలు మీనాక్షి, మండల పరిషత్ అధ్యక్షురాలు శైలజ శనివారం వేర్వేరుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు మరియు పాఠశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించేందుకు తాము ఎల్లవేళలా ముందుం టామని సంఘం సభ్యులకు వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ సంఘం మునిపల్లి మండల శాఖ అధ్యక్షులు చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి సంగమేశ్వర్ సంఘం ప్రతినిధులు చంద్రయ్య వీరన్న రాజేశ్వర్ దేవదానం శ్రీకాంత్ సుజావుద్దీన్ రమేష్ సిద్దేశ్వర్ కిష్టయ్య పాండురంగారెడ్డి మహేందర్ ప్రవీణ్ కుమార్ శ్రీనివాస్ శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సందల్ ఉత్సవాల్లో కౌన్సిలర్ చంద్రారెడ్డి

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం



బొల్లారం మున్సిపాల్టీ పరిధిలోని లక్ష్మీనగర్ కాలనీకి చెందిన సయ్యద్ మదర్శవాలి దర్గాలో శుక్రవారం సందల్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ ఎస్ జిల్లా సీనియర్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ముస్లిం మత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థ నల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దర్గా పెద్దలు కౌన్సిల ర్ చంద్రారెడ్డిని ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లా డుతూ దర్గా అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు. ఉర్స్ ఉత్సవాలు హిందూ ముస్లిం సఖ్యతకు ప్రతీక గా నిలుస్తా యన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రబ్బాని, దిననాథ్, రాజా రామ్, ఆరిఫ్, సలీం, రియాజ్, రహీం, అక్రమ్, ఆజాం, దావూద్ పాల్గొన్నారు.

ప్రతిభ హైస్కూల్ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రమైన జిన్నారంలో గల స్థానిక ప్రతిభ విద్యానికేతన్ హైస్కూల్‌లో శనివారం 2023 ప్రతిభ విద్యానికేతన్ హై స్కూల్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను పాఠశాల ప్రిన్సిపల్ సార శ్రీనివాస్ ఆధ్వర్యంలో విద్యార్థులు ఉపాధ్యాయ బృందం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ నూతన సంవత్సరం విశ్వ మానవాళికి శుభసూచకంగా ప్రగతి దాయకంగా ఉండాలంటూ ప్రిన్సిపల్ శ్రీనివాస్ ఆకాంక్షించారు. విద్యార్థులు అన్ని రంగాల్లో రాణిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు సృజనాత్మకంగా స్పందించే గుణాన్ని అలవర్చుకోవాలన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులందరూ హ్యాపీ న్యూ ఇయర్ అంటూ 2023వ సంవత్సరానికి స్వాగతం పలికారు. ఉపాధ్యాయ బృందం,విద్యార్థి బృందం పాల్గొన్నారు.

బైరి నరేష్ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-న్యాల్‌కల్



హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా అయ్యప్ప స్వామిపై బైరి నరేష్ అనుచిత వ్యాఖ్యలు చేశాడని.. వెంటనే అతడిని అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ హద్నూర్ పోలీస్‌స్టేషన్‌లో పలు గ్రామాల యువకులు, భజరంగ్‌దల్, బీజేపీ నాయకులు శనివారం ఫిర్యాదు చేశారు. వెంటనే అతడిని అరెస్టు చేసి డిమాండ్ చేస్తూ రోడ్డుపై నిరసన కార్యక్రమం చేపట్టి.. నరేష్ దిష్టిబొమ్మ దహనం చేశారు. నిరసన తెలిపిన వారిలో బీజేపీ మండలాధ్యక్షులు ఏక్నాథ్ పాటిల్, రేజింతల్ ప్రభాకర్ చారి, పి. శ్రీనివాస్ రెడ్డి శ్రీనివాస్, ప్రభాకర్, తదితర గ్రామాల యువకులు ఉన్నారు.

సేవాలాల్ జయంతిని సెలవుదినంగా ప్రకటించాలి



నవతెలంగాణ-పుల్కల్

గిరిజనుల ఆరాధ్య దైవ్యం అయిన బాల బ్రహ్మచారి శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలని గిరిజన సంఘం అధ్యక్షులు జైసింగ్ నాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఫిబ్రవరి 15న సేవలాల్ జయంతి ఉన్నందున ఆ రోజును సెలవు దినంగా ప్రకటించాలన్నారు. దేశంలో కుల, మతాలవారీగా పండుగలకు, వారి గురువుల జయంతికి ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించిందని.. బంజారాలకు మాత్రమే సెలవు ప్రకటించకపోవడం సరికాదన్నారు. 29 రాష్ట్రాల్లోనూ లంబాడీ భాష మాట్లాడేవారు ఉన్నారని.. వారందరినీ ఏకం చేసి బంజారాల సమాజాభివృద్ధికి కృషి చేస్తామన్నారు. సేవాలాల్ జయంతిని అధికారికంగా నిర్వహించాలన్నారు.

సీఎస్ఆర్ నిధుల పర్యవేక్షణ పకడ్బందీగా జరగాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లాలోని పరిశ్రమలు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్)కింద నిధులు మంజూరు చేసి జిల్లా అభివృద్ధికి సహకరించేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సీఎస్ఆర్ నిధుల పర్యవేక్షణ కమిటీ అధికారులకు సూచించారు. శనివారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో సీఎస్ఆర్ నిధుల పర్యవేక్షణా కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. క్లస్టర్ వారీగా నివేదికలు, ఆయా అధికారులు చేపట్టిన చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని పరిశ్రమల యాజమాన్యాలు కంపెనీస్ యాక్ట్ మేరకు సామాజిక బాధ్యతగా జిల్లా అభివృద్ధికి సిఎస్ఆర్ కింద వివిధ అభివృద్ధి పనుల కోసం నిధులను కలెక్టర్ ఖాతాలో జమ చేయాలన్నారు. సిఎస్ఆర్ నిధులను రాబట్టడానికి,మరియు పర్యవేక్షణ కోసం ఏర్పాటు చేసిన కమిటీలోని అధికారులు వారికి కేటాయించిన క్లస్టర్‌లోని పరిశ్రమలన్నింటిని మరోమారు పరిశీలించి, ఆయా పరిశ్రమల నుంచి సీఎస్ఆర్



వివరాలను సేకరించి నివేదిక అందజేయాలన్నారు. కరెక్ట్ డాటా తీసుకోవాలన్నారు. కంపెనీ యాక్ట్ నిబంధన మేరకు ఉన్నది లేనిది క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తున్న కంపెనీలకు సిఎస్ఆర్ గైడెన్స్, ఆక్ట్ మేరకు నోటీసులు జారీ చేయాలన్నారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్లు రాజర్షి షా, వీరారెడ్డి, సీపీఓ, కమిటీలోని ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు



ఆంగ్ల నూతన సంవత్సరాది సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ జిల్లా ప్రజలకు, అధికారులకు, సిబ్బం దికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2022 సంవత్సరానికి వీడ్కోలు చెబుతూ 2023కు స్వాగతం పలు కుతూ అందరూ ఆయురారోగ్యాలతో, ఆనందంగా ఉండా లని ఆకాంక్షించారు. కరోనా మహమ్మారి దరిచేరకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విధిగా మాస్కులు ధరించి, భౌతిక దూరం,శుభ్రతను పాటించాలని కలెక్టర్ సూచించారు. జిల్లా అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. నూతన సంవ త్సరంలో అంతా మంచి జరగాలని కోరుతూ జిల్లా ప్రజలకు, అధికారులకు, సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

నిరుపేద కుటుంబానికి ఎమ్మెల్యే భరోసా

నవతెలంగాణ-గుమ్మడిదల



గుమ్మడిదల గ్రామానికి చెందిన గాయంతి మల్లేష్ అనారోగ్యంతో మృతి చెందాడు. బీఆర్ఎస్ గ్రామ నాయ కుల ద్వారా ఈ సమా చారాన్ని తెలుసుకున్న పటాన్చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి.. బాధిత కుటుంబానికి సానుభూతి తెలిపారు. తన సోదరుడు గూడెం మసూదన్ రెడ్డి ద్వారా మండల ప్రజా ప్రతినిధులతో కలిసి రూ.10 వేల ఆర్థిక సాయాన్ని బాధిత కుటుంబానికి అందజేయించారు. సర్పంచ్ చిమ్ముల నరసింహారెడ్డి, ఉప సర్పంచ్ మొగులయ్య, నంద్యాల విష్ణువర్ధన్ రెడ్డి, వార్డ్ సభ్యులు రాము, బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు దాసరి ఆంజనేయులు యాదవ్, నాయకులు దేవేందర్ రెడ్డి, పొన్నాల శ్రీనివాస్‌రెడ్డి, దాసరి మల్లేష్ యాదవ్, కొత్తల కృష్ణ కుంటి పెంటయ్య, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

నూతన సంవత్సర శుభాకాంక్షలు..

నవతెలంగాణ-పటాన్‌చెరు



పటాన్‌చెరు నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలి యజేశారు. నూతన సంవత్సరం ప్రతీ ఒక్కరి జీవితాల్లో ఆనందాన్ని తీసుకురావాలని అభిలాషించారు. ప్రజల ఆకాం క్షలకు, ఆలోచనలకు అనుగుణంగా సమిష్టి సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామన్నారు.

బార్ అసోసియేషన్‌కు, రాజకీయ పార్టీలకు ముడిపెట్టడం సరికాదు



నవతెలంగాణ-నారాయణఖేడ్

ఖేడ్ మున్సిఫ్ కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికలను రాజకీయ పార్టీలకు ముడిపెట్టడం సరికాదని న్యాయవాది అలిగే జీవన్ కుమార్ అన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ఎన్నికల్లో గెలుపోటములు సహజమేనన్నారు. న్యాయ వ్యవస్థ స్వయం ప్రతి ప్తతిని దెబ్బతీసేలా న్యాయవాదులు లక్ష్మణ్‌రావు, మారుతి రెడ్డిలు మాట్లాడటం సరికాదన్నారు. జూనియర్ న్యాయ వాదులను తప్పు దోవ పట్టిస్తు న్నారని పదే పదే అంటూ జూనియర్ న్యాయవాదుల ప్రతిష్టను కించపరిచేల మాట్లా డటం తగదన్నారు. బార్ అసోసియేషన్‌కు పార్టీలకు ముడి పెడుతూ సీనియర్ న్యాయవాదులు మాట్లాడటం పట్ల ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

సమిష్టి కృషి.. సమన్వయంతోనే అభివృద్ధి

- రూ.72.97కోట్లతో రహదారులు, మన ఊరు-మన బడి, మిషన్ భగీరథ పనులు
- పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

నవతెలంగాణ-పటాన్‌చెరు

ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో పటాన్‌చెరు నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమం జొడెద్దుల వలె దూసుకెళున్నాయని మినీ ఇండియాగా పేరొందిన నియోజక వర్గంలోని 28 రాష్ట్రాల ప్రజలను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శనివారం పటాన్‌చెరు పట్టణంలోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో నియోజకవర్గం స్థాయి ప్రజాప్రతినిధులు, పంచాయతీ రాజ్, రహదారి భవనాలు, గ్రామీణ నీటిపారుదల సంస్థ జిల్లా అధికారులు, బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నియోజకవర్గంలోని వివిధ అభివృద్ధి పనుల కోసం రూ.72.97 కోట్ల నిధులు మంజూరు చేసిందన్నారు. పంచాయతీరాజ్ శాఖ ద్వారా 32 పనుల కోసం రూ.23.76కోట్లు మంజూరు కాగా, వీటితో బీటీ రోడ్లు రెన్యువల్స్ చేయడంతో పాటు, వివిధ బ్రిడ్జిల ను నిర్మాణం చేస్తామన్నారు. మండల కేంద్రమైన జిన్నారంలో ఒక కోటి 56 లక్షలతో ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను రెండు రోజుల్లో ప్రారంభిస్తామన్నారు. ఐదు కోట్ల 16 లక్షల రూపాయల మిషన్ భగీరథ నిధులతో పటాన్‌చెరు జిన్నారం, అమీన్పూర్ మండలాల



పరిధిలో ఓవర్ హెడ్ ట్యాంకులు, పైపులైను నిర్మాణ పనులు పూర్తి చేయనున్నట్లు పేర్కొన్నారు. రహదారులు మరియు భవనాల శాఖ ద్వారా 17 కోట్ల 70 లక్షల రూపాయలతో బీటీ రోడ్డులను మరమ్మత్తు చేయ నట్లు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన మన ఊరు మనబడి పథకం ద్వారా మంజూరైన ఇరవై కోట్ల పద్నాలుగు లక్షల రూపాయలతో 56 ప్రభుత్వ పాఠశా లలో వివిధ అభివృద్ధి పనులు ప్రారంభించామని, మార్చి లోగా వీటిని పూర్తి చేయనున్నట్లు తెలిపారు.హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై ద్వారా 9 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో పటాన్‌చెరు పోలీస్ స్టేషన్ నుంచి రిలయన్స్ కంపెనీ వరకు నూతన మంచినీటి పైపుల నిర్మాణ పనులు పూర్తి చేశామన్నారు.

వీటితోపాటు ముఖ్యమంత్రి కేసీఆర్ ఇటీవల నారాయణఖేడ్లో పర్యటించిన సందర్భంగా పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని 55 గ్రామ పంచాయతీలకు రూ.20 లక్షల చొప్పున నిధులు మంజూరు చేయడంతోపాటు, తెల్లాపూర్ అమీన్పూర్ బొల్లారం మున్సిపాలిటీలకు 25 కోట్ల రూపాయల చొప్పున నిధులు అందించారన్నారు. వీటి ద్వారా చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలను త్వరలోనే వెల్లడిస్తామన్నారు. ప్రభుత్వం అందించే నిధులతో పాటు పరిశ్రమలు అందించే సిఎస్ఆర్ నిధులతో నియోజకవర్గంలో వేల కోట్ల రూపాయల అభివృద్ధి పనులను చేపడుతున్నా మన్నారు. అమీన్పూర్, తెల్లాపూర్ మున్సిపాలిటీల పరిధిలో నూతనంగా 200 కాలనీలు ఏర్పడడంతో పాటు గ్రేటెడ్ కమ్యూనిటీలు, విల్లాల నిర్మాణాలు కొనసాగుతు న్నాయన్నారు. పొట్టకూటి కోసం వివిధ రాష్ట్రాల నుండి వచ్చే కార్మికులు సైతం జీవనం సాగించేలా అనుకూల పరిస్థితులు నియోజకవర్గంలో ఉన్నాయని సంతోషం వ్యక్తం చేశారు. నియోజకవర్గాన్ని స్పోర్ట్స్ హబ్బుగా తీర్చిదిద్దే విధంగా ఇప్పటికే ఏడు కోట్ల యాభై లక్షల రూపాయలతో మైత్రి స్టేడియాన్ని ఆధునీకరించడంతోపాటు, పటాన్చెరు మండలం పాటి, జిన్నారం, అమీన్పూర్ మున్సిపాలిటీల పరిధిలో ఐదు ఎకరాల సువిశాల విస్తీర్ణంతో మినీ స్టేడియాల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయన్నారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా భవిష్యత్తు అవసరాల కోసం ఇస్నాపూర్ వరకు మెట్రో ను పొడిగించేలా ప్రభుత్వానికి కోరనున్నట్లు తెలిపారు.. మూడో విడతలో తప్పకుండా వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. త్వరలో రిజిస్ట్రేషన్ కార్యాలయం సైతం ప్రారంభించబోతున్నామన్నారు. పంచాయతీరాజ్ శాఖ ఈఈ జగదీశ్వర్, ఆర్అండ్‌బి ఈఈ సురేష్, గ్రామీణ నీటిపారుదల శాఖ డీఈ శ్రీనివాసులు తమ ప్రగతి నివేదికలను తెలిపారు. ఈ సమావేశంలో నియోజకవర్గస్థాయి ప్రజా ప్రతినిధులు, భారత రాష్ట్ర సమితి నాయకులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందజేత





నవతెలంగాణ-పటాన్‌చెరు, నారాయణఖేడ్

పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 36 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన 17 లక్షల రూపాయల చెక్కులను ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి శనివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నారాయణఖేడ్ మండలంలోని మాద్వార్ గ్రామానికి చెందిన బాగయ్య కుమారుడు పండరి ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.40,000 చెక్కును లబ్ధిదారుకు ఎమ్మెల్యే అందజేశారు. అలాగే నాగల్గిద్ద మండలంలోని వుసల్వాడ్ గ్రామానికి చెందిన లబ్ధిదారుకు చెక్కును అందించారు. సీఎం సహాయ నిధిని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.

కిర్బీలో చారిత్రాత్మక వేతన ఒప్పందం

- సీఐటీయూతోనే మెరుగైన ఒప్పందాలు..
- సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు, కిర్బీ యూనియన్ అధ్యక్షులు చుక్క రాములు

నవతెలంగాణ-పటాన్‌చెరు

కార్మికులకు మెరుగైన వేతన ఒప్పందాలు చేయడం సీఐటీయూకే సాధ్యమని ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కిర్బీ యూనియన్ అధ్యక్షులు చుక్క రాములు అన్నారు. ఈ మేరకు శనివారం హైదరాబాదులోని జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్ శ్రీ చతుర్వేది చాంబర్లో సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు, యూనియన్ అధ్యక్షులు చుక్క రాములు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున్, పరిశ్రమ యజమాన్యం తరుపున పిలిపోస్, రాజమహేందర్ యూనియన్ నాయకులు సంతకాలు చేశారు. ఈ సందర్భంగా చుక్క రాములు మాట్లాడుతూ.. కిర్బీ పరిశ్రమలో చారిత్రాత్మకమైన వేతన ఒప్పందం చేశామన్నారు. కేవలం ఐదు నెలల కాలంలోనే మెరుగైన అగ్రిమెంటు చేశామన్నారు. అగ్రిమెంట్ కు సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.ఈ వేతన ఒప్పందంలో ప్యాకేజీ, సర్వీస్, ఇంక్రిమెంట్ కలిపి రూ.8040 డైరెక్టుగా వచ్చాయన్నారు. వీటితోపాటు వీడీఏ 1960 సిరీస్ రూ.3.75 పైసల నుండి నాలుగు రూపాయల 10 పైసలు వరకు పెరిగిందన్నారు. రిటర్మెంట్ బెనిఫిట్ కూడా సాధించామన్నారు.



కార్మికుడు రిటైర్మెంట్ తేదీ నుంచి మరో ఆరు నెలల వరకు పొడిగించామన్నారు. సంవత్సరంలో రెండు సార్లు మాత్రమే రిటైర్మెంట్ ఉంటుందన్నారు. మల్లిఖార్జున్ మాట్లాడుతూ.. గిఫ్టు, బోనస్, లీవులు, మెడికల్, సర్వీస్ అవార్డు, పిల్లల ఎడ్యుకేషన్ అసిస్టెంట్ ఇతరులన్నింటిలో భారీగా పెంపుదల చేశామన్నారు. 2014 డిసెంబర్ 31 తేదీ నాటికి పనిచేస్తున్న కాంటాక్ట్ కార్మికు లను రెగ్యులరైజ్ చేస్తున్నామన్నారు. గేటు మీటింగ్ లో ఇవన్నీ విషయాలు కార్మికులకు తెలియజేస్తే.. కార్మికులు హర్షం వ్యక్తం చేశామన్నారు. యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె రాజయ్య, జనంల్ సెక్రెటరీ వీఎస్ రాజు, యూనియన్ నాయకులు ప్రసాద్, శ్రీనివాస్, శ్యాము, బీరప్ప విటల్ మల్లేష్, చిట్టన్నలాఖన్, మహేశ్వర్ రెడ్డి, శంకర్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

సాయి కృష్ణవేణి పాఠశాలలో స్వయం పరిపాలనా దినోత్సవం



నవతెలంగాణ-జోగిపేట

జోగిపేట సాయి కృష్ణవేణి పాఠశాలలో శనివారం డైరెక్టర్ నాగరాజు ఆధ్వర్యంలో స్వయం పరిపాలనా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠాలు బోధిస్తూ వారి అనుభవాలను వెల్లడిం చారు. ఉన్నత పాఠశాల ఆర్జెడిగా నివేదిత, జిల్లా విద్యాధికారిగా సాయి వంశీ, ఉప జిల్లా విద్యాధికారిగా సదాఫ్ సుల్తానా, మండల విద్యాధికారిగా రోషన్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులుగా అభిరానంద్, ఉప ప్రధానో పాధ్యాయులుగా ప్రణవ చరణ్, డైరెక్టర్‌గా నరేష్ , మరికొంత మంది ఉపాధ్యా యులుగా, పీఈటీలుగా, వ్యాయామ ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. స్వయం పాలన దినోత్సవం సందర్భంగా మండల విద్యాధికారి బండి కృష్ణ పాఠశాలకు హాజరై పర్యవేక్షించి, విద్యార్థులకు తగు సూచనలు చేశారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ రెడ్డి, పాఠశాల డైరెక్టర్లు యన్. నాగరాజు, వెంకటేశం లు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం నరేష్, మల్లేశం, జాకీర్, వెంకటేశం, అరుణ్, సునిత, సవిత, విజయలక్ష్మి పాల్గొన్నారు.

విద్యార్థులు భావిభారత నిర్దేశకులుగా ఎదగాలి

- పటాన్‌చెరు సీఐ వేణుగోపాల్ రెడ్డి
- కృష్ణవేణి టాలెంట్ స్కూల్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-పటాన్‌చెరు

విద్యార్థులు సత్ప్రవర్తనతో విద్యనభ్యసిస్తూ.. రేపటి భావిభారత నిర్దేశకులుగా ఎదగాలని పటాన్‌చెరు సీఐ వేణుగోపాల్ రెడ్డి విద్యార్థినిలకు మార్గ నిర్దేశం చేశారు. శనివారం పటాన్‌చెరు పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ నాగరాజుతో కలిసి సీఐ వేణుగోపాల్ రెడ్డి స్కూల్ నూతన క్యాలెండర్ 2023ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు.సోషల్ మీడియాకు దూరంగా ఉండాలన్నారు. సోషల్ మీడియాలో వచ్చే మంచిని మాత్రమే తెలుసుకొని, చెడు విషయాల జోలికి వెళ్ళవద్దన్నారు. అపరిచిత వ్యక్తులు మెసేజ్‌లు ఫార్వర్డ్ చేసి ఓటీపీలు చెప్పమంటే ఎట్టి పరిస్థితుల్లో చెప్పవద్దన్నారు. అలా అపరిచిత వ్యక్తులకు ఓటీపీలు చెప్పి చాలామంది విద్యార్థులు,



యువత పెద్ద మొత్తంలో డబ్బులు పోగొట్టుకొని మోసపోయిన ఘటనలు ఎన్నో ఉన్నాయన్నారు. విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలని తెలిపారు. ప్రతి ఒక్క విద్యార్థులు తల్లిదండ్రులకు మొదటి స్నేహితులుగా ఉంటూ అన్ని విషయాలను పంచుకోవాలన్నారు. చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని సూచించారు. ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను శ్రద్ధగా విని, కష్టపడి చదివి ఉన్నతమైన స్థానాలకు చేరుకొని వారి తల్లిదండ్రులకు, గురువులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సీఐ వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ నాగరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





నవతెలంగాణ-సంగారెడ్డి, జోగిపేట

ఎస్ఎఫ్ఐ 53వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా సంగారెడ్డి కొత్త బస్టాండ్ వద్ద భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రమేష్ జెండా ఆవిష్కరించారు. జోగిపేటలో మండల కమిటీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంగారెడ్డిలో ఆ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రమ్య, రమేష్‌లు, జోగిపేటలో జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రోళ్ల మహేష్ వేర్వేరుగా మాట్లాడారు. 1970లో కేరళ రాష్ట్రం తిరువనంతపురంలో ఎస్ఎఫ్ఐ ఏర్పడింద న్నారు. నాటి నుంచి నేటి వరకు.. అధ్యయనం, పోరాటం అన్న నినా దంతో విద్యార్థుల, విద్యారంగం సమస్యలపై సమశీల పోరా టాలు చేస్తున్నదన్నారు. స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సోషలి జం లక్ష్యాల కోసం ఉద్యమాలు చేస్తున్నదన్నారు. కేంద్ర నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలన్నారు. పెండింగ్ స్కాలర్‌షిప్ ఫీజురియంబర్స్మెంట్‌ను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని కోరారు. అలాగే 2016 బ్యాచ్ డిగ్రీ విద్యార్థులకు బ్యాక్లాగ్ ఒక్క సబ్జెక్టుకు పదివేల రూపాయలు కట్టి పరీక్షలు రాయాలనడం చాలా సిగ్గుచేటన్నారు. నామి నల్ ఫీజులు పెట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాల విద్యా రంగం వ్యతిరేక విధానాలు తిప్పి కొట్టడం కోసం ఎస్ఎఫ్ఐ చేసే పోరాటాల్లో విద్యార్థులందరూ పాల్గొనాలన్నారు. సంగారెడ్డిలో జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల మహేష్, శ్రీకాంత్, రాజు, శివ, కేవీపీఎస్ నాయకులు దత్తు, జోగిపేటలో మండల కార్యదర్శి రేణుకుమార్, నాయకులు నాని, యాకోబ్, శ్రీకాంత్, అరవింద్, సురేష్, శివ కుమార్, మనో జ్, కిషోర్, రాజ్, మానస, పూజిత, రాజేశ్వరి, నందిని పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన


నవతెలంగాణ-జిన్నారం

జిన్నారం మండల కేంద్రంలో ఉట్ల నుంచి జిన్నారం వెళ్లే ప్రధాన రహదారి మొదలుకొని పెద్దమ్మ గూడెం కొయ్యమ్మల గడ్డ రహదారికి అనుసంధానంగా ఉన్న పాత పానాది రోడ్డు నిర్మాణం పనులను శనివారం స్థానిక ప్రజా ప్రతినిధులు జిన్నారం వెంకటేశం గౌడ్ బృందం పరిశీలించారు. ఈ సందర్భంగా వెంకటేశంగౌడ్ మాట్లాడుతూ.. సదరు రోడ్డును బీటీ లేదా సీసీరోడ్డుగా మార్చేందుకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సహకారంతో కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నీలం సంజీవ ముదిరాజ్ మాజీ, ఎంపీటీసీ అంతిరెడ్డిగారి శ్రీనివాస్ రెడ్డి, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు గొర్ల శ్రీనివాస్ యా దవ్, ఏర్పుల లింగం, శ్రీధర్ గౌడ్, కో ఆప్షన్



సభ్యులు శ్రీని వాస్ గౌడ్,బీఆర్ఎస్ నాయకులు నరసింహారెడ్డి, తోట నర్సింగ్‌రావు, మల్లేష్ పెద్దగూడెం తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 3
మెదక్
ఆదివారం 01 జనవరి 2023



బండి సంజయ్‌కు మల్లికార్జున స్వామి జాతర ఆహ్వానం

నవతెలంగాణ-నర్సాపూర్



మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో ఉన్న శ్రీ కేతకి భ్రమరాంబ మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలు ఈనెల 4 నుండి ప్రారంభం కానున్నాయి. కాగా ఈ జాతర ఉత్సవాలకు రావాలని కోరుతూ శనివారం ఆలయ నిర్మాణ దాత, నర్సాపూర్ బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ వల్దాస్ మల్లేష్ గౌడ్ హైదరాబాదులోని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ నివాసానికి వెళ్లి ఆయన్ను ఆహ్వానించారు. అనంతరం ఆర్ఎం గ్రూప్ ఆధ్వ ర్యంలో రూపొం దించిన నూతన క్యాలెండర్‌ను బండి సంజయ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఆయన వెంట నర్సాపూర్ బీజేపీ మండలా ధ్యక్షులు నర్సింగ్ రావు, శివంపేట మండల అధ్యక్షులు నల్ల రవిగౌడ్, హత్నూర మండలాధ్యక్షులు నాగ ప్రభువు గౌడ్, నర్సాపూర్ పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నాయకులు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

గీతా స్కూల్లో నూతన సంవత్సర వేడుకలు

నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)



తూప్రాన్ మున్సిపల్ పరిధిలో గల గీతాస్కూల్లో శనివారం రోజు ముందస్తు నూతన సంవత్సర వేడుకలను విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల ఆవరణలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులు 2022 సంవత్సరానికి వీడ్కోలు చెప్పి.. విద్యార్థులు 2023 సంవత్సరానికి వినూత్నంగా స్వాగతం పలికారు. పాఠశాల మైదానంలో రంగు రంగుల దుస్తులతో హ్యాపీ న్యూ ఇయర్‌ను ప్రదర్శించారు. విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని ఆడిపాడారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పి.రామాంజనేయులు, చైర్‌పర్సన్ పి. ఉష, డైరెక్టర్‌లు రాఘవెందర్‌గౌడ్, కొడిపాక నారాయణగుప్త, ప్రిన్సిపల్ వెంకటకృష్ణారావ్, ఇంచార్జ్ ప్రిన్సిపల్ ప్రేంరాజ్ మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులకు నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు

నవతెలంగాణ-మెదక్‌రూరల్

2023 ఆంగ్ల నూతన సంవత్సరంలో ప్రతీ ఒక్కరూ ఆనందంగా ఉండాలని.. ప్రతీ ఇంట్లో సుఖ సంతోషాలు వెల్లివిరియాలని అధికారులు, ప్రజాప్రతినిదులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ నూతన సంవసత్సర శుభాకాంక్షలు తెలిపారు. గత సంవత్సర అనుభవాలను దృష్టిలో ఉంచుకుని.. జీవితంలో మరింత ఎత్తుకు ఎదగాలన్నారు.

ఉద్యోగాల సంవత్సరం..



ఈ నూతన సంవత్సరంలో నిరుద్యోగులకు ప్రత్యేకమని.. ఎన్నో నోటిఫికేషన్లు వచ్చాయని.. వాటిని సద్వి నియోగం చేసుకుని జీవితంలో స్థిరపడాలని జిల్లా కలెక్టర్ హరీశ్ ఆకాంక్షించారు. నూతన సంవత్సరంలో ప్రతి కుటుంబంలో సంతోషం వెల్లివిరియాలని, ఆనందోత్సవాల మధ్య వేడుకలు ఘనంగా జరుపుకోవాలన్నారు. ప్రజలు సరికొత్త ఆలోచనలు, ఆశలు, ఆశయాలు లక్ష్యాలతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఎన్నో ప్రభుత్వ ఉద్యో గ ప్రకటనలు పడ్డాయని, నిరుద్యోగ యువత జీవితంలో స్థిరపడుటకు చక్కటి అవకాశమన్నారు. కష్టపడి చదివి ఉద్యో గాలు సాధించి తల్లిదండ్రుల ఆశలు నెరవేర్చాలని హితవు చెప్పారు. నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితాలలో వెలుగులు నింపాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు.

సుఖసంతోషాలు వెల్లివిరియాలి..



మెదక్ జిల్లా ప్రజలకు ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2023 ప్రజల ఆనందాల సంవత్సరంలో ప్రతి ఇంటా సుఖ సంతోషాలు వెల్లివిరియాలని, సంపద సమృద్ధి కలగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

ఆనందాల సంవత్సరమవ్వాలి..

నవతెలంగాణ-హవేలీఘనపూర్



మెదక్ జిల్లా ప్రజలందరికీ సీఎం కేసిఆర్ రాజకీయ కార్యదర్శి, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మండల పరిధిలోని కూచన్‌పల్లి గ్రామంలోని వ్యవ సా య క్షేత్రంలో ఆయన మాట్లాడుతూ.. 2023 అభివృద్ధి, ఆనందాల సంవత్సరం కావాలని, ప్రతీ ఇంటా నూతన సంవత్సరంలో సుఖ సంతోషాలు వెల్లివిరియాలని ఆకాం క్షించారు. ఈ సంవత్సరం మెదక్ ప్రజల జీవితాల్లో, రాష్ట్ర ప్రజలందరి జీవితాల్లో మంచి మార్పులకు దారి తీయాలని కోరుకున్నారు. ఈ నూతన సంవత్సరంలో ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థిస్తున్నట్టు తెలిపారు.

జనవరి 6న జెడ్పీ సమావేశం

నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లా ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం జనవరి 6న నిర్వ హించనున్నట్టు జెడ్పీ సీఈఓఎల్లయ్య శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. జనవరి 6న ఉదయం 11:00 గంటలకు జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ మంజుశ్రీ జయపాల్ రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహిస్తారరన్నారు. జిల్లా అధికారులు తమ శాఖలకు సంబంధించిన పూర్తి వివరాలతో హాజరుకావాలన్నారు. సభ్యులందరూ నిర్ణీత సమయంలో గా సమావేశానికి రావాలన్నారు.

కంగ్టి మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

వతెలంగాణ-కంగ్టి

మండల ప్రజలకు స్థానిక పీఏసీఎస్సీ చైర్మెన్ లక్ష్మిబాయి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈసంధర్భంగా ఆమె మాట్లాడుతూ.. గడిచిన సంవత్సరమంతా సుఖసంతోషాలతో సాగిందని.. 2023లోకి అడుగుపెడుతున్న రైతులకు, మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. వచ్చే సంవత్సరమంతా సంతోషంగా జీవించాలని కోరారు.

పంటలు పరిశీలించిన వ్యవసాయ అధికారులు

నవతెలంగాణ-రేగోడు



మండలంలోని కొత్తవాన్‌పల్లి గ్రామంలో యాసంగి పంట వరి నారు మడిని మండల వ్యవసాయ అధికారులు పరిశీలించారు. ఏవో జావిద్ తో పాటు ఏరువాక కేంద్రం సంగారెడ్డి శాస్త్రవేత్త రాహుల్, ఏఈఓ భూలక్ష్మిలు వరి నారు మడిని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వరి నారు మంచిగా పెరగడానికి కార్బండాజిమ్‌తోపాటు మంకోజంబు మిశ్రమ పదార్థం కలిపి పిచికారి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ రాజు యాదవ్, డైరెక్టర్ సంగయ్య, రైతులు పాల్గొన్నారు.

శ్రీ కృష్ణవేణి స్కూల్లో నూతన సంవత్సర వేడుకలు



నవతెలంగాణ-చేగుంట

చేగుంట పట్టణ కేంద్రంలోని శ్రీ క్రిష్ణ వేణి టాలెంట్ స్కూల్లో శనివారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. 2022 సంవత్సరానికి వీడ్కోలు చెప్తూ, 2023 సంవత్సరానికి స్వాగతం పలుకుతూ విద్యార్థులు వివిధ సాంస్కృతిక, జానపద, సాంప్రదాయక నృత్యాలను చేశారు. చదువులతో పాటు విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనడం చేత మానసికోల్లాసం చెంది భవిష్యత్తులో చాలా చక్కగా రానిస్తారని లయన్స్ క్లబ్ జిల్లా చైర్మెన్ డి. లింగమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్, ఇంచార్జి రజని, ఉపాధ్యాయుల బృందం, తల్లిదండ్రులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

ఉత్తర ద్వార నృసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)



తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన ఉత్తర ద్వార నృసింహస్వామి దేవాలయంలో వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని రామాలయం సమీపంలోని శ్రీకూర్మ నృసింహ స్వామి దేవాలయంలో సోమవారం రోజు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్టు కార్యక్రమ నిర్వాహకులు అహోబిలం రమణయ్య పంతులు తెలిపారు. తూప్రాన్‌లో వైకుంఠ ఉత్తర ద్వార దర్శణం కేవలం నృసింహస్వామి దేవలయంలోనే ఉందని, సుమారు 300 సంవత్సరాల చరిత్ర కలిగిన అత్యంత పురాతన దేవాలయంలోని మహిమాణ్విత నృసింహస్వామిని దర్శించుకుంటే కోరిన కోర్కెలు తీరుతాయని ప్రజల విశ్వాసమన్నారు.

పురోహిత పంతులమ్మకు ఆర్థిక సాయం



నవతెలంగాణ-చేగుంట

చేగుంట మండలం చందాయిపేట గ్రామంలో పురోహితం చేసుకుంటూ జీవనం గడుపుతున్న గ్రామ ఆడపడుచు పంతులమ్మ అన్న పూర్ణమ్మకు గ్రామ ప్రజల సహకారం మరియు పాలకవర్గం కలిసి గ్రామకంఠంలో స్థలం ఇచ్చి ఇల్లు నిర్మించారు. తమవంతు సాయంగా స్థానిక సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్ రూ.10,111 ఆర్థిక సాయం పంతులమ్మకు నేరుగా అందజేశారు. ఎవరైనా దాతలు ముందుకొచ్చి పంతులమ్మకు సాయం చేయాలన్నారు.

త్వరలోనే బీఆర్ఎస్‌కు రాజీనామా : అన్నారం వార్డు సభ్యులు

నవతెలంగాణ-గుమ్మడిదల



మండల పరిధిలోని అన్నారం గ్రామపంచాయతీ సర్పంచ్, ఉప సర్పంచ్ సస్పెన్షన్ అయ్యారని.. అయితే సీనియర్ వార్డు సభ్యులకు చెక్ పవర్ ఇవ్వడం లేదని దీంతో అభివృద్ధి కుంటుపడుతున్నదని.. చెక్‌పవర్ ఇవ్వకపోవడం పట్ల త్వరలోనే బీఆర్ఎస్‌కు రాజీనామా చేయనున్నట్టు వార్డు సభ్యులు శ్రీనివాస్ ముదిరాజ్ తెలిపారు. రాష్ట్రం సిద్ధించడం కోసం ఎన్నో త్యాగాలకు చేసిన తమకు.. సముచిత న్యాయం జరగకపోవడంతో రాజీనామాకు సిద్ధమైనట్టు స్పష్టం చేశారు. బీఆర్ఎస్ శ్రేణులు పునర్ ఆలోచన చేసి అర్హులైన ఉద్యమకారులకు లేదా వయసులో పెద్దగా ఉన్న వార్డు సభ్యులు నినాగోస్వామికి చెక్ పవర్ ఇవ్వాలని కోరారు. లేని పక్షాన మరి కొంతమంది వార్డు సభ్యులు ఇదే బాటలో మూకుమ్మడి రాజీనామాలకు సిద్ధమవుతారన్నారు.

అంబేద్కర్ బొమ్మతో అయ్యప్పను విమర్శించడం తప్పు

నవతెలంగాణ-రామాయంపేట

అంబేద్కర్ బొమ్మ పెట్టుకుని అయ్యప్పను విమర్శించడం తగదని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మల్యాల కిషన్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. హిందూ దేవుళ్ళు, అయ్యప్ప స్వామి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బైరి నరేష్ హిందూ సమాజానికి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అయ్యప్ప స్వామి పై బైరి నరేష్ చేసిన వాక్యాలను ఎమ్మార్పీఎస్ కండిస్తుంద న్నాంష. అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలోనే ఎవరి మతాన్ని వాళ్ళు అవలంబిం చవచ్చు అని, ఇతర మతాలను కించపరచడం చేయవద్దని ఉందన్నారు. ఇప్పటికైనా బైరి నరేష్ లాంటివాళ్ళు ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలని సూచించారు.

నాయకుల ముందస్తు అరెస్ట్

నవతెలంగాణ-రామాయంపేట

చలో ప్రగతి భవన్ ముట్టడి కార్యక్రమానికి వెళ్తున్న కాంగ్రెస్ నాయకులను రామాయంపేట పోలీసులు శుక్రవారం ముందస్తుగా అరెస్టు చేశారు. పోలీస్ రిక్రూట్మెంట్ లో అవకతవకలు జరిగాయని టిపిసిసి రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు, ప్రగతి భవన్ ముట్టడి కార్యక్రమానికి వెళ్తున్నా 13 మంది కాంగ్రెస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి రామాయంపేట పోలీస్ స్టేషన్ కు తరలించారు. పోలీస్ స్టేషన్ కు తరలించిన వారిలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చింతల యాదగిరి, ప్రధాన కార్యదర్శి అల్లాడి వెంకటేష్, కౌన్సిలర్ బోర్ర అనిల్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రొయ్యల పోచయ్య, కోనాపురం వెంకటితో పాటు పలువురు ఉన్నారు.



మద్యంతాగి.. ప్రమాదాలకు కొనితెచ్చుకోవద్దు

నవతెలంగాణ/తూప్రాన్‌రూరల్ (మనోహరాబాద్)

నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా మద్యం తాగి వాహనాలు నడపి.. ప్రమాదాలను కొనితెచ్చుకోవద్దని జీఎం ఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ప్రాజెక్టు మేనేజర్ వెంకటరమణ సూచించారు. తూప్రాన్ మున్సిపల్ పరిధి అల్లాపూర్ గ్రామ శివారు 44వ జాతీయ రహదారిపై గల టోల్ ప్లాజా వద్ద రోడ్డు ప్రమాదాలపై వాహనదారులకు అవగాహన సంత కాల సేకరణ కార్యక్రమాన్ని శనివారం చేపట్టారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. మద్యం తాగి రోడ్డు ప్రమాదాలకు గురై విలువైన ప్రాణాలను కోల్పోవద్దని, అలాగే కుటుంబ సభ్యులకు, బంధు మిత్రులకు తీరని శోకాన్ని మిగల్చవద్దని సూచించారు. ప్రతి నిత్యం 257 మంది మద్యం తాగి రోడ్డు ప్రమాదాలకు గురై మృతి చెందుతున్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జీఎంఆర్ సిబ్బంది పరంధామం, నాగేశ్వరరావ్, ప్రవీణ్‌కుమార్, నారాయణన్, వసంత్‌సాయి, ఫౌండేషన్ ఇంచార్జ్ శ్రీనివాస్, రక్షా సిబ్బంది వాహన దారులు తదితరులు పాల్గొన్నారు.

బస్వరాజ్‌కు జెడ్పీచైర్‌పర్సన్ సన్మానం



నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించడానికి వెళ్తున్న బస్వరాజ్‌ను మెదక్ జెడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్ శనివారం మనోహరాబాద్ దండుపల్లి వద్ద సన్మానించారు. చిన్నశంకరం పేట మండలం తుర్కల మందాపూర్ గ్రామానికి చెందిన బీమరి బస్వరాజ్ 2017లో కిలిమంజారో, 2018లో సిక్కింలోని బీసి రాయ్, 2019లో ఉత్తరాఖండ్‌లోని మౌంట్ భగీరథ పర్వతాన్ని అధిరో హించాడు. ప్రస్తుతం ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించడానికి వెళ్తుండగా జెడ్పీ చైర్‌పర్సన్ సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బస్వరాజ్ తెలంగాణ రాష్ట్రానికి చెందినవాడు కావడం ఎంతో గర్వకార ణమన్నారు. బస్వరాజ్ భవిష్యత్తులో మంచి స్థాయికి ఎదగాలని ఎలాంటి సహాయం అవసరమున్నా చేస్తాన న్నారు. మండల వైస్ ఎంపీపీ యంజాల విఠల్‌రెడ్డి, ఎంపీటీసి పొట్టొల్ల లత వెంకట్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు పురం మహేశ్వర్‌ముదిరాజ్, రాష్ట్ర నాయకులు పంజా భిక్షపతి, నాగిరెడ్డి, ఉపసర్పంచ్ మహెందర్‌గౌడ్, ఆత్మ కమిటీ డైరెక్టర్ భిక్షపతి, బండి నరెందర్‌గౌడ్, సాయిరాం గౌడ్, సుధాకర్, వెంకటయ్య, కుమార్‌గౌడ్, వెంకట్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌వోసి అందజేత..

కొన్ని రోజుల క్రితం మాసాయిపేట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి చెందగా.. తీవ్రంగా గాయపడిన ఇద్దరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కాగా వారికి ప్రభుత్వం నుంచి ఐదు లక్షల ఎల్‌వోసిని శనివారం జెడ్పీచైర్‌పర్సన్ అందజేశారు. ప్రతీ ఒక్కరు ఎల్‌వోసితో ఉచితంగా వైద్యం చేయింకోవచ్చని తెలిపారు. రోడ్డు ప్రమాదంలో బాధిత కుటుంబానికి అండగా ఉంటానని ఎలాంటి ఆపద వచ్చినా సహాయం అందిస్తానన్నారు.

33.500 కిలోల గంజాయి చాక్లెట్లు పట్టివేత

నవతెలంగాణ/తూప్రాన్‌రూరల్ (మనోహరాబాద్)



అక్రమంగా కిరాణ షాపులో గంజాయి చాక్లెట్లను అమ్ముతున్న ఓ మహిళను అరెస్టు చేసి.. ఆమె వద్దనుంచి 33.500 కిలోల గంజాయి చాక్లెట్లను స్వాధీనం చేసుకునట్టు తూప్రాన్ సీఐ శ్రీధర్ తెలిపారు. తూప్రాన్‌లోని సీఐ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన వివరాలు తెలిపారు. మనోహరాబాద్ మండలం పారిశ్రామిక ప్రాంతమైన కాళ్ళాకల్‌లోని వైష్ణవి కిరాణ షాపులో అక్రమంగా గంజాయి చాక్లెట్లను అమ్ముతున్నట్టు నమ్మదగిన సమాచారం రాగా.. ఎస్సై సందీప్‌రెడ్డి సిబ్బందితో కలిసి దాడి చేశారు. అక్రమంగా అమ్ముతున్న గంజాయి చాక్లెట్లను పట్టుకున్నారు. తహసీల్దార్‌తో కలిసి వెళ్లి విచారణ చేయగా.. ఇతరుల నుంచి గంజాయి చాక్లెట్లను కొనుగోలు చేసి.. అధిక ధరకు విక్రయిస్తున్నట్టు షాపు యజమాని శివునూరి స్వప్న అంగీకరించిందన్నారు. దాంతో పంచనామా నిర్వహించి స్వప్నను అదుపులోకి తీసుకోగా ఆమె భర్త శివునూరి నరేష్ పరారీలో ఉన్నాడన్నారు. అనంతరం షాపులో ఉన్న 33.500 కిలోల గంజాయి చాక్లెట్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామన్నారు. పరారీలో ఉన్న నరేష్‌ను త్వరలోనే పట్టుకుంటామని సీఐ తెలిపారు.

ఘనంగా మార్పు కళామండలి ఆవిర్భావ వేడుకలు



నవతెలంగాణ-సంగారెడ్డి

మార్పు కళామండలి ఆవిర్భావ వేడుకలను స్థానిక పోతిరెడ్డిపల్లి బ్యాంక్ కాలనీ సావిత్రిబాయి పూలే హాల్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్పు కళామండలి వ్యవస్థాపకులు ఎన్నార్ మాట్లాడుతూ.. మార్పు కళామండలి 22వ ఆవిర్భావ దినోత్సవం, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. 22 ఏళ్ల ప్రయాణంలో ఎంతోమంది కళాకారులను మార్పు కళామండలి తయారు చేసిందన్నారు. అటు విద్యారంగంలోనూ, ఇటు కళా రంగంలోనూ విద్యార్థిని, విద్యార్థులకు ప్రోత్సాహాన్ని అందిస్తూ రాజ్యాంగ స్ఫూర్తితో, సామాజిక బాధ్యతతో అడుగులు వేస్తున్నామన్నారు. మహనీయుల ఆశయాల బాటలో ప్రతీ ఒక్క విద్యార్థి, యువకుడు పయనించాలని, స్వేచ్ఛా, సమానత్వం, సౌభ్రాతృత్వం సామాజిక న్యాయాన్ని ప్రేమించే ప్రతీఒక్కరు మార్పు కళామండలి అభిమా నులేనన్నారు. ఎంకేఎం సలహాదారులు హేమలత మాట్లాడుతూ.. తమ ఆట-పాట-మాట సామాజిక మార్పు కోసమేనని, కళాకారులంతా మార్పు కళామండలి బాటలో నడ వాలని కోరుతూ డా.అంబేద్కర్ త్యాగాన్ని తమ పాటలో వినిపిం చారు. సీనియర్ కళాకారుడు డి.రత్నం మాట్లాడుతూ.. మార్పు కళామండలి శిక్షణలో ఎంతోమంది శిక్షణ పొందినా, కొంతమంది మాత్రమే మార్పు కళామండలి బాటలో నడుస్తు న్నారని వారికి అభినందనలు తెలుపుతూ శుభాకాంక్షలు అందజేశారు. మార్పు కళామండలి కళాకారులు సిద్ధు, గణేష్‌లు పాడిన పాటలు సబి కులను అలరించాయి. తార ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు కావ్య శ్రీ, సంధ్యారాణి, సాయి కుమార్, దత్తు మార్పుకళామండలి కార్యక్రమాలకు తప్పక హాజరవుతామన్నారు. మహనీయుల ఆశయాల కోసం అంకితం అవ్వాలని నినాదాలు ఇచ్చి ఎన్నార్, హేమలతలు కేకును కట్ చేయగా వచ్చిన వారందరూ కేకు ముక్కలు ఆరగిస్తూ సంతోషాన్ని వ్యక్తపరిచారు. అడ్వాన్స్‌గా సంఘసేవిక సావిత్రి బాయి పూలే 191 జయంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ దత్తు వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

ప్రతి రైతు ఈ -కేవైసీ నమోదు చేసుకోవాలి

నవతెలంగాణ-రామాయంపేట

ప్రతీ రైతు తప్పనిసరిగా ఈ-కేవైసీ నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి అన్నారు. శనివారం అక్కన్నపేట లో ఇంటింటి ఈ కేవైసీ ఈ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఒక లక్ష 30 వేల మంది రైతులకు గాను ఒక లక్ష మూడు వేల మంది రైతులు మాత్రమే ఈ కేవైసీ నమోదు చేసుకున్నారని ఆమె తెలిపారు. మరో 28 వేల మంది రైతులు నమోదు చేసుకోలేదని అన్నారు. ఈ కేవైసీ నమోదు చేసుకుని రైతులకు పీఎం కిసాన్ డబ్బులు జమ కావని తెలిపారు. ప్రతి ఒక్క రైతు తప్పనిసరిగా ఈ కేవైసీ నమోదు చేసుకోవాలని సూచించారు. రామాయంపేట వ్యవసాయాధికారి రాజనారాయణ, నార్సింగి వ్యవసాయ అధికారి యాదగిరి తో పాటు పలువురు పాల్గొన్నారు.

రేపు జిన్నారంలో రూ.1.77 కోట్ల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

నవతెలంగాణ-జిన్నారం

జిన్నారం మండల కేంద్రంలో రేపు(సోమవారం) పలు అభివృద్ధి కార్యక్రమాలకు పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నట్టు బీఆర్ఎస్ రాష్ట్ర నాయ కులు జిన్నారం వెంకటేశం గౌడ్ తెలిపారు. మండల కేంద్రం లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. స్థానికంగా రూ.1.57 కోట్లతో నిర్మిం చ తలపెట్టిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవన నిర్మా ణానికి, నాబార్డ్ కింద 20 లక్షలతో నిర్మించి తలపెట్టిన జిన్నా రం దర్గా కాలనీ వద్ద మంచినీటి ట్యాంక్ నిర్మాణానికి శంకు స్థాపన చేస్తారన్నారు. ఉపసర్పంచ్ నీలం సంజీవ ముదిరాజ్, మాజీ ఎంపీటీసీ అంతిరెడ్డి గారి శ్రీనివాస్ రెడ్డి, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు గొర్ల శ్రీనివాస్ యాదవ్, ఏర్పుల లింగం, శ్రీధర్ గౌడ్, కో ఆప్షన్ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది, బీఆర్ఎస్ నాయకులు తోట నర్సింగ్ రావు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



ముదిరాజ్‌లు రాజకీయంగా ఎదగాలి

నవతెలంగాణ/తూప్రాన్ రూరల్(మనోహరాబాద్)



ముదిరాజులు రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలని ముదిరాజ్ మహసభ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బండ ప్రకాష్ అన్నారు. ముదిరాజ్ మహసభ నాయకులు, నాచగిరి లక్ష్మి నర్సింహ స్వామి ట్రస్టుబోర్డు మాజీ చైర్మెన్ కొట్టాల యాదగిరి ఆధ్వర్యంలో ముదిరాజ్ నాయకులు శనివారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిశారు. ఈ సంద ర్భంగా తూప్రాన్ ఉమ్మడి మండలంలోని ముదిరాజ్ కులస్థుల సొసైటీల్లో ఉన్న సమస్యలపై చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ముదిరాజ్‌లు ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగిననాడే సమస్యలను సాధించుక ఒంటారన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ముదిరాజ్‌ల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో మనోహరాబాద్ మండలం కూచారం గ్రామానికి చెందిన ముదిరాజ్ మహసభ నాయకులు దాసరి నరేష్‌ముదిరాజ్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

మత్స్య శాఖ సహకార సంఘాలకు సర్టిఫికెట్లు అందజేత

నవతెలంగాణ-మెదక్‌రూరల్



జానకంపల్లి, రామతీర్థం, సుతార్‌పల్లి గ్రామాల్లో మత్స్య శాఖ సహకార సంఘాలు రిజిస్ట్రేషన్ కాగా.. ఆ సంఘ సభ్యులకు మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి హైదరా బాదులోని ఆమె నివాసంలో శనివారం సర్టిఫికెట్లు అంద జేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అదేవిధంగా మెదక్ నియోజకవర్గ పరిధిలోని రాయన్‌పల్లి గ్రామానికి చెందిన ఈగ బిక్షపతి, కొడపక గ్రామానికి చెందిన రాంచందర్, రామాయంపేటకు చెందిన దేవుని కిష్టయ్య, ఝాన్సి లింగపూర్ గ్రామానికి చెందిన కలవాల ఎల్లం అనే నలుగురు మత్స్యకారులు ఇటీవల ప్రమాదవశాస్తూ మరణిం చారని.. వారికి ఇన్సూరెన్స్ ద్వారా ఒక్కొక్కరికి రూ.5,00,000 అందజేశామన్నారు. మత్స్యకారుల అభి వృద్ధికి సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారన్నారు. మత్స్య శాఖ ఏడి రజిని, పాపన్నపేట్ మండలం వైస్ ఎంపీపీ విష్ణు వర్ధన్ రెడ్డి నాయకులు దుర్గయ్య కయ్యం సాయిరెడ్డి, సంగేపు దుర్గయ్య, బాబాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఇరుముడి కట్టి.. శబరిమలకు

- నియమ నిష్టలతో పూర్తయిన కన్నెస్వామి నీలం మధు మండల దీక్ష
- చివరి రోజు సుమన్ ఆధ్వర్యంలో మహాపడిపూజ



నవతెలంగాణ-పటాన్‌చెరు

నలభై ఒక్క రోజుల పాటు కఠిన నియమాలతో అయ్యప్ప దీక్షను పూర్తి చేసిన కన్నెస్వామి నీలం మధు ముదిరాజ్ తన తోటి అయ్యప్ప స్వాములతో కలిసి శబరి యాత్రకు బయల్దేరారు. మండల దీక్షకు చివరి రోజు తన మిత్రుడు సుమన్ నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ వేడుకల్లో పాల్గొన్నారు. శనివారం ఉదయం దత్తాత్రేయ శర్మ ఆధ్వర్యంలో ప్రారంభమైన మహా పడిపూజలు అయ్యప్ప స్వామి సహిత విశేష అష్టాదశ సోపాన దేవతాశక్తి ఆవాహన చేశారు. అనంతరం అయ్యప్ప స్వామికి పంచవింశతి కలశ స్థాపన చేసి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. విశేష పడి ఆవాహన అర్చనలో కన్నె స్వామి నీలం మధు ముదిరాజ్ దంపతులు పాల్గొని ఘనంగా పూజలు నిర్వహించారు. మహా పడిపూజ సందర్భంగా మండల దీక్షను పూర్తి చేసుకున్న స్వాములు అయ్యప్ప నామస్మరణ చేస్తూ తన్మయత్వంతో నృత్యం చేశారు.పూజా ప్రాంగణమంతా స్వామియే శరణమయ్యప్ప అంటూ అయ్యప్ప నామస్మరణతో మారుమోగిపోయింది. అనంతరం కన్నె స్వామి నీలం మధు ముదిరాజ్ తో పాటు 19 మంది అయ్యప్ప స్వాములు గురు స్వామి సంజీవ్, సురేశ్ గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామికి ఇష్టమైన ఇరుముళ్లను కట్టుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహపడి పూజ అనంతరం పూజా ప్రాంగణంలో నిర్వహించిన అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.అనంతరం మణికంఠ నామస్మ రణతో ఇరుముళ్లను తలపై పెట్టుకుని స్వామియే శరణం అయ్యప్ప అంటూ శబరికి బయల్దేరిన స్వాములను కుటుంబ సభ్యులు, భక్తులు పాదాబివందనం చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, గ్రామ ప్రజలు, పెద్దలు, ఎస్.ఎం.ఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న మంజీర విద్యార్థుల నమూనా పార్లమెంట్

నవతెలంగాణ-రామాయంపేట

పట్టణంలోని మంజీరా విద్యార్థులు శనివారం నిర్వహించిన భారత పార్లమెంటు నమూనా కార్యక్రమం ఆకట్టుకుంది. పార్లమెంట్ తరహాలో విద్యార్థులు వివిధ రాష్ట్రాలకు చెందిన ఎంపీలు, మంత్రులుగా ప్రతిపక్ష నాయకులుగా ఉండి ఈ మాక్ పార్ల మెంట్ నిర్వహించారు. పాఠశాల మైదానంలో లోక్‌సభ సెట్టు వేసి, నమూనా పార్లమెంటు సమావేశాలు జరిపారు. అధికార పక్షం,ప్రతిపక్షం, లోక్ సభ స్పీకర్‌తో పాటు జంతర్ మంతర్ వద్ద జరిగే ధర్నా కార్యక్రమాలను కూడా విద్యార్థులు కండ్లకు కట్టినట్టుగా చూపించారు. ప్రధానమంత్రిగా బేబీ హాసిని, స్పీకర్‌గా ఆశ్రిజ, మంత్రులుగా ఆయా పార్టీలకు చెందిన ఎంపీలుగా ప్రతిపక్ష నాయకులుగా విద్యార్థులు ఆయా వేషధారణలో అలరించారు. రైతు సమస్యలపై, దేశ భద్రత కోసం చేపట్టిన మిలిటరీ, అగ్నిపత్ పథకంపై చర్చ జరిగింది. క్వశ్చన్ అవర్, జీరో అవర్స్ ,బడ్జెట్ ఫైల్ ఆవిష్కరణ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో అతిపెద్దదైన భారత పార్లమెంట్ వ్యవస్థ. పార్లమెంట్లో జరిగే కార్యకలాపాలపై భావి భారత పౌరులు అయిన విద్యార్థులకు అవగాహన కల్పించడానికి విద్యార్థులచే ఈ నమూనా పార్లమెంటు కార్యక్రమం నిర్వహించినట్టు పాఠశాల ప్రిన్సిపాల్ వాసవి తెలిపారు. పాఠశాల కరస్పాం డెంట్ జితేందర్ రెడ్డి, వాసవి, ప్రిన్సిపల్ సురేష్,,రామ్ రెడ్డి, శ్రీశైలం, అనిల్, సుధాకర్, మౌనిక, మీనా, అమూల్య కృష్ణప్రియలు పాల్గొన్నారు.



యువజన కాంగ్రెస్ నాయకులు అరెస్ట్

నవతెలంగాణ-హవేలీఘనపూర్

ఛలో ప్రగతి భవన్ ముట్టడి కార్యక్రమానికి వెళుతున్న యువజన కాంగ్రెస్ నాయ కులను హవేలీఘనపూర్ పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు అదిల్ పాషా మాట్లాడుతూ.. తెలంగాణ స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డ్ కానిస్టేబుల్ నియమకాల్లో అవకతవకలు జరిగాయని.. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చలో ప్రగతి భవన్ ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టారరన్నారు. అయితే ఈ కార్యక్రమానికి వెళ్లకుండా పోలీసులు ముందస్తు అరెస్టు చేశారన్నారు. అరెస్టు అయిన వారిలో కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు లింగాల సంతోష్, కృష్ణ, కుమార్ గౌడ్, సాంబ, శాంతి కుమార్, గొల్ల మహేష్, మొండి పద్మారావు, బాబు, మహేష్, తొగిట మల్లయ్య, తదితరులు ఉన్నారు.



రైతులు తప్పనిసరిగా ఈ-కేవైసీ చేయించుకోవాలి

నవతెలంగాణ-నిజాంపేట

ప్రతీ రైతు తప్పకుండా ఈ-కేవైసీ చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి సతీష్ అన్నారు. ఈ మేరకు శనివారం కల్వకుంట, నిజాంపేట్, చెల్మెడ గ్రామాల్లో పీఎం కిసాన్ ఈ-కేవైసీ చేయించుకోని రైత ఒల ఇంటి వద్దకి వెళ్లి చేయించారు. ఈ-కేవైసీ చేసుకున్నవారికి మాత్రమే 13వ విడత నగదు అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు శ్రీలత, కావేరి, గణేష్ మరియు కల్వకుంట సర్పంచ్, రైతులు, తధితరులు పాల్గొన్నారు.

తూప్రాన్‌లో జూనియర్ సివిల్ కోర్టు ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ -గజ్వేల్

తూప్రాన్‌లో జూనియర్ సివిల్ కోర్టును ఏర్పాటు చేయాలని గజ్వేల్ న్యాయవాద బృందం కోరింది. శుక్రవారం మెదక్ జిల్లా జడ్జి లక్ష్మీశారదను కలిసి వినతిపత్రం అందజేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాతినిధ్య వహిస్తున్న గజ్వేల్ నియోజకవర్గం లో తూప్రాన్ మండలం ఉందన్నారు. కార్యక్రమంలో గజ్వేల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పార్థసారథి రాజు, ఉపాధ్యక్షుడు నల్ల సుదర్శన్, బొడ్డు శ్రీనివాస్, ప్రశాంత్ కుమార్, బత్తుల రాజు, వేణుగోపాల చారి తదితరులు పాల్గొన్నారు.

కొత్త సంవత్సరంలో కొత్త కాంతులు విరబూయాలి

జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్



నవ తెలంగాణ-కొండపాక

నూతన సంవత్సరంలో ప్రజల జీవితాలలో నూతన కాంతులు విరబూయాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ ఆకాంక్షించారు. 2022 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ 2023 నూతన సంవత్సరంలోకి అడిగిడుతున్న శుభసందర్భంగా కలెక్టర్ జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు, రాష్ట్ర ఆర్థిక వైద్య ఆరోగ్య మరియు కుటుంబసంక్షేమశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు మరియు ఇతర ప్రజాప్రతినిధుల సహకారంతో జిల్లా అధికార యంత్రాంగం ముందుకు సాగుతాం.. ప్రభుత్వ అభివద్ధి, సంక్షేమ పథకాలను జిల్లాలోని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని అభివద్ధి చెంది ప్రతి ఒక్కరు ఆయురారోగ్యంతో జీవిస్తూ, అందరి జీవితాల్లో సుఖ సంతోషాలు విరబూయాలని ఆకాంక్షించారు

సకాలంలో వ్యాధి నిరోధక టీకాలు అందించాలి



నవతెలంగాణ-తొగుట

జాతీయ స్థాయిలో లబ్దిదారులకు సరియైన సమయంలో టీకాలు అందించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతినిధి డాక్టర్ ఏ.కావ్య అన్నారు. శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. అనంతరం మండలంలో కాన్గల్, గణపూర్, బండారుపల్లిలో జరుగుతున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని పరిశీలించారు. గ్రామాలను సంద ర్శించి తల్లుల ద్వారా టీకాలు అందించిన విధా నాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ఏ.సాగరిక,సూపర్వైజర్ జి. స్వామి,ఆయా సబ్ సెంటర్ల ఏఎన్ఎం లు పాల్గొన్నారు.

నిర్మాణం పనులను పరిశీలించిన ఏపీవో



నవతెలంగాణ-హుస్నాబాద్

హుస్నాబాద్ మండలంలోని కుచనపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధి పథకంలో నిర్మిస్తున్న వంటగది, టాయిలెట్ పనులను శనివారం ఏపీవో పద్మ పరిశీలించారు. పనులను వేగవంతం అయ్యేలా చూడాలని కాంట్రాక్టర్ కు సూచించారు. అనంతరం గ్రామంలోని నర్సరీ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజమ్మ ఫీల్డ్ అసిస్టెంట్ సునీత తదితరులు పాల్గొన్నారు.

చేబర్తిలో గ్రామ దేవతలకు బోనాల సమర్పణ



నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని చేబర్తి గ్రామంలో గత మూడు రోజుల నుంచి గ్రామ దేవతలకు పూజలు చేస్తున్నారు. శనివారం గ్రామంలో కనకదుర్గమ్మకు, ఎల్లమ్మకు, పోశమ్మకు, గడి మైసమ్మకు, ముత్యాలమ్మకు, మాతమ్మకు బోనాలు సమర్పించారు. ఆలయాల వద్దకు డప్పు చప్పుడ్లతో, జమిడిక మోతలతో, శివశత్తుల నృత్యాలతో, పోతురాజుల విన్యాసాలతో బోనాలను ఊరేగించారు. అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం డుబ్బుల వారి ఆధ్వర్యంలో అమ్మవారి కథను చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎర్రబాగు అశోక్,వంటిమావిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బబ్బూరి రాందాస్ గౌడ్,అత్మకమిటీ డైరెక్టర్ రాంలుగౌడ్,రైతు బంధు సమితి అధ్యక్షులు జాలని బాలనర్సయ్య, నాయకులు పోయిల మల్లేశం, తోట సత్తయ్య,గ్యారా మల్లేశం, బొమ్మని సత్తయ్య, కొండ యాదగిరి,పర్మని బాలనర్సయ్య, శమ్మని వెంకటేష్, తదితరులున్నారు.

దేశ భవిష్యత్ తరగతి గదిలోనే..

దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు



నవ తెలంగాణ-సిద్దిపేట

ప్రపంచ గురువుగా భారతదేశం అవతరించబోతుందని, దానికి తరగతి గదులే కారణమని, దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే నిర్మాణం అవుతుందని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు అన్నారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) జిల్లా అధ్యక్షులు ఊడెం రఘువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో తపస్ క్యాలెండర్ ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తు మొత్తానికి భారతదేశ కేంద్రంగా మారుతుందని, నేడు భారతదేశ ప్రతిభ ప్రపంచం మొత్తం వ్యాపించిందని అన్నారు. ప్రపంచానికి మార్గదర్శనం చేసే స్థాయికి నేడు భారతదేశం ఎదిగిందని, ప్రపంచంలోని ప్రతి సమస్యకు పరిష్కారం కోసం భారత్ వైపు చూస్తున్నారని అన్నారు. ఇంత అద్భుతమైన మార్పుకు మేదో సంపత్తే కారణమని, ఆ మెదో సంపత్తికి కేంద్రం తరగతి గదులని అన్నారు. ఉపాధ్యాయులందరూ సమాజ సంస్కరణ తమ బాధ్యతగా భావించి సంస్కారవంతమైన భవిష్యత్తు పౌరులను తయారు చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయుల పైన ఉందన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, విద్యారంగ అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మురళీధర్ , రాష్ట్ర బాధ్యులు తిరుపతి, శ్రీనాకర్ రెడ్డి, జనార్ధన్, శివ, జిల్లా బాధ్యులు బాలకిషన్, రామ్ రెడ్డి, శ్రీకాంత్, రాఘవేంద్రరావు, దేవదాస్, యాదయ్య, జైపాల్, శ్రీకాంత్, రవి, చారి, కనకరాజు, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

మన ఊరు-మన బడి పనులపై కలెక్టర్ అసహనం



నవ తెలంగాణ-కొండపాక

మండలాల్లో మన ఊరు-మన బడి పథకం పనులు నత్తనడకన కొనసాగుతున్నాయని కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అసహనం వ్యక్తం చేశారు. శనివారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని మీటింగ్ హాల్‌లో చేర్యాల, దుళ్మిట్ట, మద్దూరు, కొమురవెల్లి మండలాల్లో పాఠశాలలవారీగా ప్రధానోపాధ్యాయులు, ఎస్ఎంసీ చైర్మన్, ఎంఈవో, ఎంపీఓ, ఎంఈవో, ఎంపీడీవో, ఏపీఓ, ఇంజినీరింగ్ విభాగం ఏఈ, డీఈలు, సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, నిర్మాణ ఏజెన్సీలతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ పథకంలో ఎలక్ట్రిసిటీ, తాగునీటి వసతి, మేజర్ మైనర్ (కిటికీలు, డోర్లు, స్లాప్, ఫ్లోర్) రిపేర్లు తప్పని సరిగా వేగంగా పూర్తి చేసి కలరింగ్‌కు నమోదు చేసుకోవాలన్నారు.

ఎన్ఆర్ఈజీఎస్ కింద చేసే పనుల్లో మరుగుదొడ్లు, కిచెన్ షెడ్ పూర్తి చేశాకే మిగతా ప్రహరీ, అదనపు తరగతి గదులు పూర్తి చేయాలన్నారు. ఈజీఎస్ పనుల్లో చాలా వెనకబడి ఉన్నందున ఈ మండలాల్లో పాఠశా లల పనులను పర్యవేక్షిం చాలని డీఆర్డీఏ పీడీ గోపాల్‌రావును ఆదేశించారు. పనులు పూర్తయ్యే వరకు సమావేశాలు నిర్వహిస్తూనే ఉంటామన్నారు.

శాస్త్రీయ విద్యా విధానం కోసం పోరాడాలి

నవ తెలంగాణ -గజ్వేల్

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ 53 ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గజ్వేల్ డివిజన్ కార్యాలయం వద్ద మాజీ నాయకులు రాజు స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సోషలిజం జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ దేశంలో విద్యారంగ సమస్యల కోసం నిరంతరం పోరాటం చేసే ఎస్ఎఫ్ఐ, శాస్త్రీయ విద్యా విధానం కోసం ఉద్యమిస్తుందన్నారు. నేడు నూతన విద్యా విధానం పేరిట విద్యార్థుల మెదడ్లలో మతోన్మాదం నింపుతున్నారని గుర్తు చేశారు. ఎస్ఎఫ్ఐ కార్యకర్తలుగా మనమంతా ఈ దేశ సమైక్యత కోసం పోరాడాలని తెలిపారు. ప్రభుత్వ విద్యను కాపాడుకునే విధంగా ఎస్ఎఫ్ఐ నాయకులు బలమైన ఉద్యమాలు చేయాలని గుర్తు చేశారు. ఎస్ఎఫ్ఐ జాతీయ మహాసభలు హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించిన సందర్భంగా భవిష్యత్ ఉద్యమాలను రూపొందించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ గజ్వేల్ డివిజన్ అధ్యక్షులు శేఖర్, ఎస్ఎఫ్ఐ గజ్వేల్ డివిజన్ నాయకులు జ్యోతిర్మయి, అబ్దుల్, నిరంజన్, వినయ్, అభిలాష్, షరీఫ్, మహేష్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-వర్గల్: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద శనివారం రోజున ఎస్ఎఫ్ఐ విద్యార్థి



నాయకులు జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ గజ్వేల్ డివిజన్ అధ్యక్షుడు శేఖర్ మాట్లాడుతూ. అధ్యయనం- పోరాటం అనే నినాదంతో స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం,సోషలిజంఅనే లక్ష్యాలతో, విద్యార్థుల పక్షాన విద్యార్థుల న్యాయం కోసం ఎస్ఎఫ్ఐ పోరాటం చేస్తుందని. చాలామంది విద్యార్థి నాయకులని కోల్పోయిన, నిర్బంధానలు ఎదుర్కొంటూ, ప్రభుత్వాలు దాడులు చేస్తున్నప్పటికీ ఎక్కడ కూడా వెనక్కి తగ్గకుండా నిత్యం విద్యార్థుల పక్షాన ఉంటుందన్నారు. అనేక రూపాల్లో భవిష్యత్తులో విద్యారంగ సమస్యల పరిష్కరం కోసం పోరాటం చేస్తామని, ఈ దేశంలో ప్రతి పేదవాడికి ధనికుడికి అందరికీ ఒకే రకమైన



విద్యఅందాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ కోరుకుంటుదన్నారు. అదేవిధంగా అందరికీ విద్య అందరికీ ఉపాధి కోసం ఎస్ఎఫ్ఐ పోరాడుతుందని ఆయన అన్నారు. దేశంలో నూతన జాతీయ విద్యా విధానం రాబోతుంది, దీన్ని మనం వ్యతిరేకించాల్సిన అవసరం ఉందన్నారు, పేద, మధ్యతరగతి వాళ్ళు చదువుకోకుండా విద్యను దూరం చేస్తుంది, విద్య కార్పొటీకరణ చేసే ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం చేస్తుందన్నారు,జాతీయ విద్యా విధానంపై మనం పోరాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు, కార్యక్రమంలో నాయకురాలు వైష్ణవి, భవాని, నాయకులు భాను, ఆనంద్, సాయి, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి గ్రామంలో పౌరహక్కుల దినోత్సవం నిర్వహించుకోవాలి

నవతెలంగాణ-గజ్వేల్

ప్రతి గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించుకోవాలని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. శనివారం గజ్వేల్ మండలం శేరిపల్లి గ్రామంలో సర్పంచ్ కనకయ్యగారి అధ్యక్షతన పౌరహక్కుల దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి, ఎంపీపీ దాసరి అమరావతి ,జడ్పీటిసి పంగ మల్లేశం హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్రం వచ్చిన తరువాత పేద బడుగు బలహీనవర్గాల హక్కుల సాధన కోసం ప్రతినెల పౌరహక్కుల దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. దళితులు అణగారిన వర్గాల హక్కులకోసం దేశ ప్రజలందరూ సమానంగా జీవించటానికి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గారు తన జీవితాన్ని ధారపోసి రాజ్యాంగం ద్వారా ప్రజలందరికీ విద్య ఉద్యోగాలు రాజకీయంలో సమాన హక్కులను కల్పించడం



జరిగిందని అన్నారు. గ్రామంలో ప్రజలందరు కలిసికట్టుగా ఉంటూ గ్రామాన్ని అభివద్ధి పథంలో నిలపాలని సూచించారు. గ్రామంలో ఉన్న సమస్యలపై రెవిన్యూశాఖ మండల అభివద్ధి అధికారులు రక్షణకొరకు పోలీస్ అధికారులు దష్టికి తీసికెళ్లి సమస్యలు పరిష్కారం చేసుకోవాలని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం మన ముఖ్యమంత్రి కేసీఆర్ గారు దేశంలో ఎక్కడా లేని విధంగా గురుకులలు ఏర్పాటు చేసి ప్రత్యేకమైన విద్యను అందిస్తున్నారని అన్నారు. రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులను ప్రతి ఒక్కరూ అనుభవించాలని వాటిని దుర్వినియోగపర్చకుండా ఉండేలా అవగాహన కలిగి ఉండాలని అన్నారు.తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక ఎటువంటి తారతమ్యబేధాలు లేకుండా సంక్షేమ పథకాలు అందేలా ప్రణాళికలు చేసి పారదర్శకంగా అందిస్తున్న విషయాన్ని వారు స్పష్టంచేశారు. పౌరులుగా తమకు కలిపించిన హక్కులను పొందాలని వాటికి తమ వంతు సహాయ సహకారాలు ఉంటాయని తెలియజేశారు. వైస్ ఎంపీపీ కష్ణ గౌడ్, ఎంపీడీఓ మచ్చేంద్ర ,డిప్యూటీ తాసిల్దార్ సతీష్, ఎస్ఐ శంకర్, ఆర్ఐ కృష్ణ, సంతోష్ , బారాస నాయకులు గొడుగు స్వామి, రమేష్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, రాజా గౌడ్, గ్రామ కార్యదర్శి బిస్కెన్ పాల్గొన్నారు.

వైభవంగా బ్రహ్మంగారి విగ్రహం ప్రతిష్ఠ

నవతెలంగాణ-అక్కన్నపేట

కేశవాపూర్ గ్రామంలో ఈ నెల 26 నుంచి 30 వరకు 5రోజులుగా రామస్వామి కొండపై కొలువై ఉన్న శ్రీమద్ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో తృతీయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని భారత దేశంలో గుర్తింపు పొందిన, పేరు ప్రఖ్యాతలు గడించిన ఆజం నగర్ విజ్ఞాన సరస్వతి సంస్కృత వేద పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వేద పారంగతులు వేదాంగ వేది నాగ స్వర్ణ కుండలాల గ్రహీత బ్రహ్మశ్రీ వంగళ నరహరాచార్యులు నేతృత్వంలో బ్రహ్మోత్సవాలు, విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలు శుక్రవారం రాత్రి ముగిశాయి. విశ్వకర్మ పతాకావిష్కరణ, గణపతి పూజ, పుణ్యాహవాచనం, యజ్ఞోపవీత ధారణ, పంచగవ్య ప్రాశన, అఖండ దీప ప్రజ్వలనం, ప్రధాన కలశ స్థాపన, లక్ష్మీగణపతి వాస్తు, నవబ్రహ్మలు ఋషులు, విశ్వదేవ నవగ్రహ అష్ట దిక్పాలక యోగిని క్షేత్రపాలక భైరవ, సర్వతో భద్రమండల, మండపారాధనలు, అగ్నిప్రతిష్ఠ, హెూమములు, మహానివేదనలు, మంత్రపుష్పం, బలిహారణలు, తీర్థప్రసాదాలు, మహా అన్న సంతర్పణ కార్యక్రమాలు 32మంది సంస్కృత వేద పండితుల మంత్రోచ్ఛారణలతో ఘనంగా నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకులు,ఆలయ ప్రధాన అర్చకులు, హుస్నాబాద్ అసెంబ్లీ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సీనియర్ జర్నలిస్ట్ బ్రహ్మశ్రీ కందారపు రమేశాచార్యులు(స్మార్త,జ్యోతిష ట్రైనీ పురోహిత్) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ మహా యజ్ఞ హెూమం-విగ్రహప్రతిష్ఠ- బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా,విశిష్ట అతిథులుగా అక్కన్నపేట తహశీల్దార్ సంజీవ్ కుమార్,ప్రముఖ సామాజిక సేవకులు కర్ణకంటి మంజులా రెడ్డి స్థానిక సర్పంచ్ సర్పంచుల ఫోరమ్ అక్కన్నపేట మండల అధ్యక్షుడు బొమ్మగాని రాజేశం లక్ష్మీ ప్రాతఃకాల సమయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు రామస్వామి గుట్ట దిగువ భాగము నుంచి బ్రహ్మంగారు, గోవిందమాంబ, సిద్ధప్ప, నందిలింగం



విగ్రహాలను గుట్టపైకి ప్రత్యేక పల్లకిలో సన్నాయిమేళాలతో వేద మంత్రోచ్ఛారణలతో శరణు శరణు బ్రహ్మంగారు అమ్మవారు అంటూ బ్రహ్మేంద్ర స్వామి జాలతో గుట్టపైకి తీసుకొచ్చారు.ఇందులో పంచాయతీ కార్యదర్శి సుమలత మాజీ ఎంపీటీసీ కొమిరె స్వరూప - కొమురయ్య,బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ పామెర యాదగిరి, కందారపు బలరాములు, అయి ద యాదగిరి,గొనె సంజీవ్ భక్తులు,గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బైరి నరేష్‌పై చర్యలు తీసుకోవాలి



నవ తెలంగాణ-సిద్దిపేట

అయ్యప్ప స్వామిని కించపరుస్తూ మాట్లాడిన బైరి నరేష్‌పై పోలీసులు చర్యలు తీసకోవాలని అయ్యప్ప స్వాములు, హిందూ ధార్మిక సంఘాల నాయకులు సుందర్, రత్నాకర్, నగేష్, రమేష్ గౌడ్, శ్రీనివాస్, శ్రీకాంత్ రెడ్డి, శ్రీకాంత్, మహేష్, వెంకట్ ప్రభుత్వాన్ని కోరారు. బైరి నరేష్ వ్యాఖ్యలకు నిరసనగా సిద్దిపేటలో అయ్యప్ప స్వాములు శరభేశ్వర దేవాలయం నుంచి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ వరకు శనివారం ర్యాలీ నిర్వహించారు. సీఐకి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, హిందూ ధర్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-చేర్యాల : అయ్యప్పస్వామిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బైరి నరేష్‌పై పీడీ యాక్ట్ నమోదు చేసి కఠినంగా శిక్షించాలని కోరుతూ శనివారం పోలీస్‌స్టేషన్‌లో అయ్యప్పస్వాములు ఫిర్యాదు చేశారు. అంతకుముందు చేర్యాల పట్టణ కేంద్రంలో స్వాములు బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో గురు స్వాములు అల్లాడి జగదీశ్వర్,స్వాములు ఉట్లపల్లి శ్రీనివాస్, బద్దిపడగ నరసింహారెడ్డి,నర్ర మహేందర్ రెడ్డి, బర్రె అమరేందర్ రెడ్డి, అయిత సంపత్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కొండపాక: హిందూ దేవతలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బైరి నరేష్ వెంటనే అదుపులోకి తీసుకొని



అరెస్టు చేసి శిక్షించాలని దుద్దేడలో అయ్యప్ప సేవా సమితి, భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి, రాజీవ్ రహదారిపై నరేష్ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం అతన్ని వెంటనే పట్టుకుని అరెస్టు చేసి శిక్ష పడేలా పోలీసులు చర్యలు తీసుకోవాలని సిద్దిపేట త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో ఎస్ఐ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ దేవాలయాల జోలికి వస్తే ఉపేక్షించే పరిస్థితి ఉండదని ఎవరైనా హిందూ దేవుళ్లను కించపరిస్తే ఊరుకోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దుద్దెడ అయ్యప్ప సేవా సమితి అధ్యక్షులు, గ్రామ సర్పంచ్ ఆరెపల్లి మహదేవ్ గౌడ్, ఉపాధ్యక్షులు గోనె రమేష్, ప్రధాన కార్యదర్శి చిలుముల వెంకటేశం, కోశాధికారి రామచంద్రారెడ్డి సభ్యులు సురేందర్ రావు, జగదీశ్వర్, కనకరాజు, బజరంగ్ దళ్ కార్యకర్తలు నరహరి, రమేష్, శ్రీకాంత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఓవరాల్ ఛాంపియన్‌గా శ్రీ చైతన్య

నవ తెలంగాణ-సిద్దిపేట

పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల శాఖ-3 విద్యార్థులు సిరిసిల్లలో జరిగిన జోనల్ స్పోర్ట్స్ మీట్‌లో ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతిరెడ్డి తెలిపారు. శనివారం ఆమె మాట్లాడుతూ ఖోఖో జూనియర్ రన్నర్స్‌గా నిలిచి విజయకేతనం ఎగరేశామన్నారు. చెస్‌లో వర్షిత్ రెడ్డి 20 స్కూల్స్ విద్యార్థులను ఓడించి మొదటి స్థానంలో నిలిచారన్నారు. ఓవరాల్ ఛాంపియన్‌గా తమ పాఠశాల నిలిచిందని తెలిపారు. స్కూల్ డైరెక్టర్లు శ్రీధర్, శ్రీవిద్య, డీజీఎం లక్ష్మణరావు, కోఆర్డినేటర్ నాయుడు, ఆర్ఐ రాజులు విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో అకాడమిక్ డీన్ రాజేంద్రప్రసాద్, సివిల్స్ ఇంచార్జ్ హనుమాన్, ఏవో రాము, పి ఈ టి విజయ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



డీసీసీబీ సేవలు సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్

జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (డీసీసీబీ) అందిస్తున్న సేవలను రైతులు, ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని సిద్దిపేట బ్రాంచ్ మేనేజర్ వెంకటేష్ కోరారు. శనివారం మండలంలోని ఎల్లుపల్లి గ్రామంలో సర్పంచ్ జయశ్రీ రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో డీసీసీబీ అందిస్తున్న సేవలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ తమ ఖాతాదారులు చేసే డిపాజిట్లపై సహకార సమద్ధి డిపాజిట్ స్కీం ద్వారా అధిక వడ్డీని అందిస్తున్నట్టు తెలిపారు. గహ రుణాలు, విద్య, బంగారం, వ్యవసాయ, వ్యవసాయ సంబంధ రుణాలు తక్కువ వడ్డీకి అందిస్తున్నామని అన్నారు. వాణిజ్య బ్యాంకులకు ధీటుగా తమ ఖాతాదారులకు యూపిఐ సేవలు అందిస్తున్నట్టు తెలిపారు. ఇంతమంచి అవకాశాన్ని మండలంలోని రైతులు వినియోగించుకోవాలని కోరారు. ఫీల్డ్ ఆఫీసర్ గోవర్ధన్ రెడ్డి, మిట్టపల్లి పీఏసీఎస్ సీఈఓ ఎల్లయ్య, రైతులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి క్రీడల్లో రాణించిన మోడల్ స్కూల్ విద్యార్థులు



నవతెలంగాణ-మద్దూరు

నెహ్రూ యవజన కేంద్రం ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో నిర్వహించిన కబడ్డీ వాలీబాల్ క్రీడలలో మద్దూరు మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ విద్యార్థులు రాణించారు. తృతీయ బహుమతి సాధించినట్లు మోడల్ స్కూల్ ఇన్చార్జి ప్రిన్సిపాల్ సుద్దాల శివకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన మండలస్థాయి వాలీబాల్, కబడ్డీ పోటీలో కబడ్డీ ఆటలో ప్రథమ స్థానంలో నిలిచి జిల్లాకు ఎంపికైనట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో నిర్వహించిన పోటీలలో తతియ స్థానం లో నిలిచి 3 వేల నగదు తో పాటు ట్రోపి సాధించినట్ల ఆయన తెలిపారు క్రీడాకారులు క్రీడలలో రాణించేందుకు కషి చేసిన , పీడీ దామెర ప్రేమ్ కుమార్ ను అభినందించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల బందం క్రీడాకారులు పాల్గొన్నారు

మృతుడి కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి



నవ తెలంగాణ-దౌల్తాబాద్

మృతి చెందిన పంచాయతీ కార్మికుడి అల్వాల శ్రీనివాస్ కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని తెలంగాణ గ్రామ పంచాయతీ యూనియన్ సీఐటీయూ దౌల్తాబాద్ మండల అధ్యక్షుడు బోటుకు రాములు, కార్యదర్శి బాలరాజు డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ కార్మికుడు విద్యుత్ షాక్‌తో మృతి చెందిన విషయం తెలుసుకున్న తెలంగాణ గ్రామ పంచాయతీ యూనియన్ సీఐటీయూ దౌల్తాబాద్ మండల అధ్యక్షుడు బోటుకు రాములు, కార్యదర్శి బాలరాజు శనివారం మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం సెలవు ఉన్నా పని చేయాలని చెప్పిన అధికారులపై, ప్రజా ప్రతినిధులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఆ కుటుంబ సభ్యుల్లో ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. జీఓ 51, మల్టీపర్పస్ విధానం వల్ల గ్రామ పంచాయతీ కార్మికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఈ ఘటనకు బాధ్యులైన సర్పంచ్, పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని, లేకుంటే మండల వ్యాప్తంగా సీఐటీయూ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. అంత్యక్రియలకు పంచాయతీ పాలకవర్గం ఆర్థిక సాయం చేశారు. సుగుణవ, కనకవ్వ ఇదిగాని ఎల్లం, నీరుడు రాములు, గొడుగుపల్లి అశోక్, భూపతి ,అంజయ్య ,సత్తయ్య ,రామయ్య ,నాగరాజు, సాయిలు, మైసయ్య, పోశయ్య మల్లేశం లక్ష్మి మల్లవ్వ నర్సింలు సత్తయ్య పాల్గొన్నారు.

ముగిసిన జిల్లా స్థాయి క్రీడాపోటీలు



నవతెలంగాణ-తొగుట

గ్రామీణ యువత క్రీడలపై పట్టు సాధించాలని దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్ రావు అన్నారు. శనివారం తోగుట మండల గుడికందుల గ్రామంలో నెహ్రూయువ కేంద్రం సిద్దిపేట వారి సహ కారంతో శివాజీ యూత్ అసోసియేషన్ గుడికందుల ఆధ్వర్యంలో జిల్లా స్థాయి వాలీబాల్, కబడ్డీ క్రీడలు శుక్రవారం రాత్రి ముగిసాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే రఘునందన్ రావు, విశిష్ట అతిథి ఎన్వైకెఎస్ డిస్టిక్ యూత్ ఆఫీసర్ డివైఓ రంజిత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ యువతను ప్రోత్సహించడానికి భారత ప్రభుత్వం జిల్లా స్థాయి క్రీడా పోటీలను నిర్వహిస్తుందని తెలిపారు. యువత క్రీడాకారులు గ్రామాల నుండి జాతీయ స్థాయి వరకు పథకాలను క్రీడా పోటీలను గెలవాలని ఆకాంక్షించారు. యువత క్రీడల ద్వారా ఆత్మవిశ్వాసం శారీరక మానసిక ఉల్లాసాన్ని కలి గిస్తుందన్నారు.ఈ జిల్లా స్థాయి క్రీడా పోటీలను చూస్తూ ప్రతి గ్రామంలో యువత ఇలాగే పోటీలను సమర్థ వంతంగా నిర్వహించాలని,ఇవి వారికి ఒక దిక్సూచిగా ఉంటాయని యువత క్రీడలలో రాణిం చాలని, క్రీడలు ఆరోగ్యానికి మనిషి ఆత్మ సంక ల్పానికి దోదపడతాయని అన్నారు.ప్రతి క్రీడాకారు డు గెలుపోటములను పరిగణలోకి తీసుకోకుండా క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు.రానున్న రోజుల్లో జాతీయస్థాయిలో రాణించాలని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యులు అంజలి,ఒలంపిక్ అసోసియేషన్ కో కన్వీ నర్ విభీషన్ రెడ్డి,వాలీబాల్ అసోసియేషన్ సేకెట్రి రవీందర్ రెడ్డి, ఉప సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి,శివాజీ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు సాగర్ రెడ్డి, వార్డు సభ్యులు పరశు రాములు,యువజన సంఘం నాయకులు నవీన్, రాజు, నెహ్రూయువ కేంద్ర వాలంటర్ పరమేష్, లక్ష్మణ్, ప్రవీణ్ రెడ్డి, బాలేష్ గౌడ్, బిక్షపతి, పిఈటి రమేష్, భారత్ రెడ్డి, అశోక్, మల్లేశం, రాజశేఖర్, రమేష్, కరుణాకర్, దుర్గారెడ్డి, సురేందర్ రెడ్డి, నరేష్, రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

చెరువులో పడి వ్యక్తి మృతి



నవ తెలంగాణ-దౌల్తాబాద్

చెరువులో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల కేంద్రమైన దౌల్తాబాద్ శనివారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. దౌల్తాబాద్‌కు చెందిన గుండెకాయ నర్సింలు(45) శుక్రవారం సాయంత్రం నుంచి కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు చుట్టుముట్టు తన స్నేహితులు, బంధువులకు సమాచారం ఇచ్చి రాత్రంతా వెతికినా ఫలితం లేకపోవడంతో శనివారం ఉదయం శ్రీ రామదాసు చెరువు కట్టపై చెప్పులు, రుమాలు గుర్తించి ప్రైవేటు గజ ఈతగాళ్ల సహకారంతో మృతదేహాన్ని వెలికి తీశారు. దౌల్తాబాద్ ఎస్సై చైతన్యకుమార్ రెడ్డి సంఘటనా చేరుకొన్నారు. భార్య పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని శవ పంచనామా కోసం గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

టీపీయూఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-దౌల్తాబాద్

తెలంగాణ ప్రాంతం ఉపాధ్యాయ సంఘం 2023 క్యాలెండర్‌ను బాలికల ఉన్నత పాఠశాల దౌల్తాబాద్ లో శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు చిట్టిమల్లి శివకుమార్, మండల అధ్యక్షులు కనకరాజు జిల్లా బాధ్యులు అయిత చంద్రశేఖర్, దేవి సింగ్ ఉన్నారు. వీరితోపాటుగా శ్రీధర్ రెడ్డి, శ్రీనివాస్, రవి, కవిత, మంజుల, వినోద, పరమేశ్వరి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డీసీసీబీ సేవలు సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ - చిన్నకోడూరు

గ్రామాలలోని ప్రతి ఒక్కరు బ్యాంక్ అందించే అన్ని రకాలైన సేవల గురించి అవగాహన పెంచుకోవడం వలన వారి కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయని డిసిసిబి మేనేజర్ శ్రవణ్ కుమార్ తెలిపారు. నాబార్డు వారి ఆదేశాల ప్రకారం గ్రామస్థాయిలో ఆర్థిక అవగాహన సదస్సును చిన్నకోడూర్ మండలంలోని అనంతసాగర్ గ్రామపంచాయితి వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడూతూ... డిసిసిబి బ్యాంక్ అందించే సేవలను వివరిస్తూ, గ్రామీణ ప్రాంత రైతులకు పొదుపు ప్రాముఖ్యత, అధిక వడ్డీని అందించే డిపాజిట్లు మరియు యుపిఐ సేవల గురించి తెలిపారు. బ్యాంక్ నుండి తీసుకున్న రుణాలు సకాలంలో తిరిగి చెల్లించడం వలన, బ్యాంక్ తిరిగి ఇతర ఋణాలు అనగా పంట, విద్య, వాహన, గృహా, బంగారం మరియు ఇతర వ్యాపారలకు కూడ అధిక మొత్తంలో ఋణాలు డిసిసిబి బ్యాంక్ లో ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యంపిటిసి పర్ష రాములు, ఫీల్డ్ ఆఫీసర్ శ్రీధర్, సిఎ చంద్రం మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

సహకార బ్యాంకు క్యాలెండర్ ఆవిష్కరించిన చైర్మన్

నవతెలంగాణ-ములుగు

వంటిమామిడి సహకార బ్యాంకు క్యాలెండర్ డైరీ ని పిఎసిఎస్ చైర్మన్ బట్టు అంజిరెడ్డి పిఎసిఎస్ వైస్ చైర్మన్ కుక్కల నరేష్ గౌడ్ మేనేజర్ నిత్యలు ఆవిష్కరించారు. బట్టు అంజిరెడ్డి మాట్లాడుతూ సహకార బ్యాంకులో రైతులకు అన్ని రకాల సేవలు చేస్తున్నామని వ్యవసాయ వ్యవసాయ రుణాలు చిన్న మధ్యతరహా వ్యాపార రుణాలు గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో గృహ రుణాలు మహిళా సంఘాలకు రుణాలు ఇస్తున్నామని ఆయన అన్నారు ఈరోజు డైరీ క్యాలెండర్ ఆవిష్కరించడం ఎంతో సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. మేనేజర్ నిత్య మాట్లాడుతూ ఖాతాదారులకు అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తున్నామని ప్రైవేట్ బ్యాంకులకు దీటుగా ఫోన్ పే గూగుల్ పే కూడా అందుబాటులో ఉంచామని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో ఏపిఎం శైలజ మేనేజర్ నిత్య సిఏసిసిలు, తదితరులు పాల్గొన్నారు

అనారోగ్యంతో రాయపోల్ ఎంపీటీసీ మృతి



నవతెలంగాణ-రాయపోల్

గత సంవత్సర కాలం నుండి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ తీవ్ర అనారోగ్యానికి గురైన రాయపోల్ మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ ఎంపీటీసీ బ్యాగరి యాదమ్మ శనివారం మృతి చెందింది. ఆమె 2019 జూలై నెలలో రాయపోల్ ఎంపీటీసీగా గెలుపొందారు.అప్పటి నుండి అధికారిక కార్యక్రమాలు పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ ఎంపీటీసీ పదవికి న్యాయం చేశారు. ఎంపీటీసీ పదవి మూడు సంవత్సరాలు పూర్తి చేసుకుని పదవీకాలం పూర్తికాకముందుకే మధ్యంతరంగా మృతి చెందారు. ఎంపీటీసీ యాదమ్మ కుమారుడు సతీష్ మలిదశ తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొని కేసులు, జైలుకు వెళ్లడంతో ఉద్యమకారులను గుర్తించిన పార్టీ రాయపోల్ ఎంపిటిసి టికెట్ ఎస్సీ మహిళా రిజర్వేషన్ కావడంతో సతీష్ కుటుంబానికి టికెట్ ఇవ్వడం జరిగింది. 2019 సంవత్సరంలో జరిగిన స్థానిక ఎంపీటీసీ ఎన్నికలలో యాదమ్మ టిఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేసి 750 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందారు. ఆమె మృతి పట్ల టిఆర్ఎస్ పార్టీకి వారి కుటుంబానికి తీరని లోటన్నారు.

హద్నూర్‌లో సీఐ, ఎస్ఐకి సన్మానం



నవ తెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని హద్నూర్ పోలీస్ స్టేషన్‌లో జహీరాబాద్ రూరల్ సీఐ నోముల వెంకటేశం, ఎస్ఐ వినయ్‌కుమార్‌ను బ్రాహ్మణ సమాజం సేవాసమితి ఆధ్వర్యంలో శనివారం శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. బ్రాహ్మణ సమాజ అధ్యక్షులు రాజ్ కుమార్ దేశ్పాండే, కార్యవర్గ సభ్యులు జగదాంబరావు, రేజింతల్ మోహన్ జోషి, శ్రీధర్ రావు, శ్రీనివాసరావు ఉన్నారు.

చిట్కుల్ కారోబార్‌పై దాడికి యత్నం

నవ తెలంగాణ-పటాన్ చెరు

చిట్కుల్ కారోబార్ పై దాడికి ప్రయత్నించిన వ్యక్తిపై పటాన్‌చెరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. చిట్కుల్ గ్రామంలో అక్రమ నిర్మాణం జరుగుతుండటంతో పక్కన ఉన్నవారు పంచాయతీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న పంచాయతీ కారోబార్ సంఘటన స్థలానికి చేరుకుని అక్రమ నిర్మాణాన్ని అపటంతో క్రిమినర్ మనం చేపడుతున్న స్థల యజమాని గొల్ల మహేష్ కారోబార్ కిష్టయ్యను ఆసభ్య పదజాలంతో తిట్టి, దాడికి ప్రయత్నించి, ఆటోతో గుద్దడానికి యత్నించటంతో ప్రాణభయంతో కిష్టయ్య పంచాయతీ కార్యదర్శి కవితకు సమాచారం ఇవ్వడంతో ఆమె సలహాతో కిష్టయ్య పటాన్‌చెరు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

మినీ హజ్ హౌస్‌కు భూమి పూజ

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లా కేంద్రంలో దీందార్ ఫంక్షన్ హాల్ పక్కన మినీ హజ్ హౌస్ నిర్మాణానికి శనివారం వక్ఫ్ బోర్డ్ చైర్మన్ మసిఉల్లా ఖాన్, రాష్ట్ర హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చింత ప్రభాకర్‌తో కలిసి భూమిపూజ చేశారు. పట్టణంలోని దర్గాను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఎవరు చేయని పనులు సీఎం కేసీఆర్ చేసి చూపించారు అని అన్నారు. అన్ని కులాలను గౌరవిస్తూ సర్వమత సమానాన్ని కోరుతూ ముస్లిం, క్రిస్టియన్, హిందువుల పండుగలను అధికారికంగా నిర్వహిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని అన్నారు. పేద బడుగు అట్టడుగు వర్గాల సంక్షేమం , కళ్యాణ లక్ష్మి , షాది ముబారక్ ద్వారా రూ. ఒక లక్ష 116 రూపాయలు ఇవ్వడం సీఎం కేసిఆర్ కే సాధ్యం అని అన్నారు. విద్యకు ప్రాధాన్యత ఇస్తూ దేశానికే ఆదర్శంగా గురుకులాలు ఏర్పాటు చేసిన ఘనత కెసిఆర్ కె దక్కుతుందని వారన్నారు. మినీ హజ్ హౌస్ మంత్రి హరీష్ రావు ప్రత్యేక చొరవతో ఏర్పాటు పూర్తి చేస్తామని వారన్నారు మినీ హజ్ హౌస్ పూర్తి అయ్యేవరకు అండగా ఉంటా అని అన్నారు.



మున్సిపల్ చైర్ పర్సన్ బొంగుల విజయలక్ష్మి రవి, రషీద్ తదితరులు పాల్గొన్నారు..

బీఆర్ఎస్‌ను విమర్శించే హక్కు రఘునందన్‌రావుకు లేదు

నవ తెలంగాణ-రాయపోల్

టిఆర్ఎస్ పార్టీని మంత్రి హరీష్ రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిలను విమర్శించే నైతిక హక్కు బిజెపి ఎమ్మెల్యే రఘునందన్ రావు గారికి లేదని ఎమ్మెల్సీ పారూఖ్ హుస్సేన్ ప్రతిఘటించారు. రాయపోల్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దుబ్బాకలో శుక్రవారం జరిగిన పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలకు ముఖ్య అతిథులుగా వైద్య ఆరోగ్య ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు, వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి పాల్గొని నియోజకవర్గానికి అభివృద్ధి చేయడానికి వస్తే వారికి స్వాగతం పలుకాల్సింది పోయి తన స్వార్ధ రాజకీయం కోసం బిజెపి కార్యకర్తలను రెచ్చగొట్టిన ఎమ్మెల్యే రఘునందన్ రావు పద్ధతి మార్చుకోవాలని హితవుపలికారు. నియోజకవర్గానికి మంత్రులు వస్తే వారితో నిధులు కేటాయించుకొని అభివృద్ధికి బాటలు వెయ్యాలి కానీ వారిని అవమానించడం సరైన పద్ధతి కాదు అన్నారు. దుబ్బాక అభివృద్ధికి కావాల్సిన పనులు ఏవైతే ఉన్నాయో వాటిని మంత్రుల దృష్టికి తీసుకెళ్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడానికి కృషి చేస్తారని అన్నారు. దుబ్బాక నియోజకవర్గంలో నూతనంగా రోడ్లు , నూతన బస్టాండ్, ప్రభుత్వ కార్యాలయంలు కావాలని ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, మంత్రుల దృష్టికి తీసుకెళ్తే మంత్రులు సీఎంతో చర్చించి నియోజకవ



ర్గాన్ని అభివృద్ధి చేయడానికి కృషి చేశారన్నారు.నియోజకవర్గ అభివృద్ధి కోసం బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు రైతుల పక్షాన ఉండి పనిచేస్తుందన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో రాయపోల్ ను మండలంగా ఏర్పాటు చేయాలని మాజీ ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిలు హరీష్ రావు దృష్టికి తీసుకువెళ్లగా రాయపోల్ మండలని ఏర్పాటు చేశారని. రాయపోల్ మండలం ఏర్పాటు సమయంలో బిజెపి పార్టీ నాయకులు ఎక్కడ లేరన్నారు. రాయపోల్ మండల ఏర్పాటు కోసం మంత్రి హరీష్ రావు సీఎం కేసీఆర్ తో మాట్లాడి నూతన మండలంగా ఏర్పాటు చేసుకున్నామని ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్ గుర్తు చేశారు. ఉప ఎన్నికల్లో ఇచ్చిన విధంగా భుంపల్లి ఎక్స్ రోడ్ ను నూతన మండలంగా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చామని ఆ హమిని కూడా కళ్ళ ఎదుటనే కనబడేటట్టు నెరవేర్చామని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడు కూడా మాట తప్పన్నారు. రఘునందన్ రావు తమ స్వార్థ రాజకీయాల కోసం దుబ్బాకను అభివృద్ధి చేయకుండా ఆడుకుంటున్నారని మండిపడ్డారు. రానున్న రోజుల్లో సిద్దిపేట, గజ్వేల్, సంగారెడ్డి పట్టణాలు ఏ విధంగా అభివృద్ధి చెందాయో అదేవిధంగా దుబ్బాక నియోజకవర్గాన్ని కూడా అదే విధంగా అభివృద్ధి చేస్తామని అన్నారు. రాబోయే రోజుల్లో బిజెపి పార్టీకి మా బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు మీకు తగిన గుణపాఠం చెప్తారని ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్ అన్నారు. రఘునందన్ రావుకు గొడవల ఎమ్మెల్యేగా పేరు వస్తది అని అన్నారు. జై భారత్ అని అంటున్నారు మేము జై భారత్ అని అంటాలేమ ఆ పార్టీ నాయకులు హిందువులు కారా బిజెపి పార్టీ నాయకులు మాత్రమే హిందువుల అని ప్రశ్నించారు. బిజెపి నాయకులు మతం పేరుతో రాజకీయం చేస్తూ మత విదేశాలు రెచ్చగొడుతున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మామిడి మోహన్ రెడ్డి, జెడ్పిటిసి లింగాయపల్లి యాదగిరి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వర శర్మ, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు హనుమండ్ల రాజిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు చింతకింది మంజూరు, ఆత్మ కమిటీ డైరెక్టర్ మాదాస్ మురళి గౌడ్ అనాజిపూర్ మాజీ సర్పంచ్ రామచంద్రం గౌడ్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు జాఫర్, రాయపోల్ మాజీ ఎంపీటీసీ రాజు గౌడ్, గౌరీగారి పరుశురాములు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీటీసీ మృతదేహానికి నివాళి



నవతెలంగాణ-రాయపోల్

రాయపోల్ మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ ఎంపీటీసీ బ్యాగరి యాదమ్మ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకొని ఉమ్మడి మెదక్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్ శనివారం మధ్యాహ్నం మండల కేంద్రంలో యాదమ్మ మృతదేహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయపోల్ ఎంపిటిసి బ్యాగరి యాదమ్మ అనారోగ్యంతో మృతి చెందడం చాలా బాధాకరమని వారి మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామన్నారు. యాదమ్మ కుమారుడు సతీష్ ను ఓదార్చారు. అధైర్య పడవద్దు అండగా ఉంటామని పేర్కొన్నారు. యాదమ్మ టిఆర్ఎస్ పార్టీ తరపున భారీ మెజార్టీతో ఎంపీటీసీగా గెలుపొంది తన పదవి కాలం పూర్తి చేసుకోక ముందే అకాల మరణం చెందడం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేస్తుందన్నారు. ఆమె మృతి బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటు అన్నారు. కుటుంబ సభ్యులందరికీ పార్టీ తరఫున అండగా ఉంటామని పేర్కొన్నారు. ఎంపీటీసీ యాదమ్మ మృతదేహానికి నివాళులర్పించిన వారిలో ఎంపీపీ కల్లూరి అనిత శ్రీనివాస్, జెడ్పిటిసి లింగాయపల్లి యాదగిరి, ఎంపీడీవో మునయ్య, వైస్ ఎంపీపీ రాజిరెడ్డి, రాష్ట్ర నాయకులు మామిడి మోహన్ రెడ్డి, చిందం రాజకుమార్, రాష్ట్ర యువజన విభాగం నాయకులు అనుమాండ్ల రాజిరెడ్డి, మండల అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ, స్థానిక సర్పంచ్ మౌనిక రాజిరెడ్డి, దౌల్తాబాద్ మండల అధ్యక్షులు రణం శ్రీనివాస్ గౌడ్, జిల్లా కోఆప్షన్ రహీముద్దీన్, మండల ప్రధాన కార్యదర్శి ఇప్ప దయాకర్, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, మాజీ ఎంపీటీసీ రాజు గౌడ్, మంజూర్, మురళి, తాడెం కృష్ణ, తూర్పు లక్ష్మణ్, జనార్దన్ రెడ్డి, నవీన్ గౌడ్, ప్రవీణ్, అర్జున్, విష్ణు, సందీప్, రఫీ, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

వైద్య రంగానికి ప్రభుత్వం పెద్దపీట



నవ తెలంగాణ -గజ్వేల్

గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో 18వ వార్డులో ఎన్.సి.డి. మందుల కిట్ పంపిణీ చేసిన లిమున్సిపల్ చైర్మన్ రాజమౌళి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్య తెలంగాణ చేయడమే ముఖ్యమంత్రి కెసిఆర్ లక్ష్యమని, అధిక రక్తపోటు, మధుమేహం, చక్కెర వ్యాధి నియంత్రణ ఎన్.సి.డి.లో కిట్ ఉపయోగ పడుతుందని ఆయన తెలిపారు., రాష్ట్రంలో ప్రతి డయాలసిస్ రోగులకు మూడు వేలు పెన్షన్ రూపంలో అందజేయబోతున్న ఏకైక ప్రభుత్వం బి.ఆర్.ఎస్. పార్టీ, డయాలసిస్ రోగులకు అయ్యే వైద్య ఖర్చుల కోసం ఆలోచన చేసి సకల సౌకాల్యలతో ప్రతి జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన ప్రభుత్వం మన తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు . వైద్య రంగంలో బి.ఆర్.ఎస్. పార్టీ అధినేత కేసీఆర్ అధిక ప్రాధాన్యత ఇచ్చి తెలంగాణ ప్రజల ఆరోగ్య విషయంలో ముందుంటున్నారు అని అన్నారు. కావున అందరు కూడా క్రమం తప్పకుండా మందులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 18 వార్డ్ శ్రీనివాస్, వినయ్ రెడ్డి, ఏ.ఎన్.ఎం. నిరుపమ, ఆశావర్కర్లు సంతోషి, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

నవతెలంగాణ-రాయపోల్

ద్విచక్ర వాహనం పై నుండి ప్రమాదవశాత్తు కింద పడి మహిళా మృతి చెందిన సంఘటన రాయపోల్ మండలం అంకిరెడ్డిపల్లి గ్రామ శివారులో చోటు చేసుకుంది. రాయపోల్ పోలీసుల కథల ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని వడ్డేపల్లి గ్రామానికి చెందిన లింగగారి భాగ్యమ్మ (41) వ్యవసాయ కూలీగా పని చేసుకుంటూ జీవనం సాగిస్తూ ఉంటుంది. బుధవారం గజ్వేల్ పట్టణంలో నివాసముంటున్న తన కూతురు వద్దకు వెళ్ళింది. రెండు రోజులు అనంతరం శుక్రవారం తిరిగి తన సొంత గ్రామం వడ్డేపల్లికి వచ్చే క్రమంలో ఆటోలో ప్రయాణం చేస్తూ వీర నగర్ స్టేజి వద్ద ఆటో దిగింది.అక్కడి నుండి వడ్డేపల్లికి చేరుకోవడానికి వేచి ఉండగా గజ్వేల్ నుండి రాంసాగర్ తన ద్విచక్ర వాహనం పై వస్తున్న శివగొని చిన్న రామ గౌడ్ యాక్టివా వాహనం పై లిఫ్ట్ అడిగి వస్తున్న క్రమంలో అంకిరెడ్డి పల్లి గ్రామ శివారులోకి రాగానే ప్రమాదకరంగా గుంతలు ఉన్న రోడ్డుపై ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనం పై నుండి ఇద్దరు కింద పడ్డారు. ఈ ప్రమాదంలో భాగ్యమ్మ తలకు తీవ్ర గాయాలు కావడంతో గమనించిన స్థానికులు 108 వాహనంలో హుటాహుటిన చికిత్స నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ భాగ్యమ్మ మృతి చెందారు.ద్విచక్ర వాహనదారుడు చిన్న రామ గౌడ్ అజాగ్రత్తగా వాహనం నడపడం వలన ప్రమాదం జరిగిందని మృతురాలు భాగ్యమ్మ అల్లుడు బుడిగే నాగరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై షేక్ మహబూబ్ తెలిపారు.